ఈనాడు విశాఖపట్నం

సిటీ గురువారం 24 ఆగస్టు 2017 16 పేజీలు

మురుగు ముంచేసింది

మ్యాన్‌హోల్ వద్ద మురుగునీరు ఎగజిమ్ముతున్న దృశ్యం బ్లోఅవుట్‌ను తలపిస్తోంది. యూజీడీ వ్యవస్థ లోపాల వల్ల కాస్త వర్షం పడితే చాలు మురుగునీరు రోడ్లమీదకు వచ్చేస్తోంది. ఎంవీపీకాలనీ సెక్టారు-IIలో యూజీడీ పరిస్థితికి ఈ చిత్రాలు అద్దం పడుతున్నాయి. బుధవారం కురిసిన వర్షానికి ఇలా మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు బయటకు వచ్చేసి రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. -న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ





ఒక్కొక్కరుగా... లెక్క తేలుతున్నారు

- 22 మందికి తాఖీదులు సిద్ధం
- వీరిలో 14 మంది తహసిల్దార్లు, ముగ్గురు ఈనాం డీటీలు, ఐదుగురు వీఆర్వోలు
- మరో ఆరుగురు ప్రైవేటు వ్యక్తులపై క్రిమినల్ కేసులు
- ఇంకో ఆరు దస్త్రాల పరిశీలన బాధ్యత ఉప కలెక్టర్లకు అప్పగింత
- సిట్ సిఫార్సులతో రెవెన్యూ శాఖలో మొదలైన చర్యలు

వివరాలు ప్రధాన సంచికలో

భూ కుంభకోణానికి సంబంధించి రెవెన్యూలో శాఖాపరమైన చర్యలకు రంగం సిద్ధమవుతోంది. భూ దస్త్రాల తారుమారు వ్యవహారంపై విచారణ చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సిఫార్సులను అమలు చేసేందుకు కలెక్టరేట్ అధికారులు సమాయత్తమయ్యారు. భూ వ్యవహారాల నియమావళిని సక్రమంగా పాటించకపోవడం, మార్గదర్శకాలను ఉల్లంఘించడం వంటి కారణాలపై వివిధ క్యాడర్లకు చెందిన 22 మందికి శ్రీముఖాలు జారీ అయ్యాయి. వీరంతా వారం నుంచి 15 రోజుల్లోగా కలెక్టర్‌కు జవాబు ఇవ్వాలి.

రూ. 2.91 కోట్లు నొక్కేశారు!


అడ్డగోలుగా 363 ఇళ్ల కేటాయింపు

- జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహాల్లో మాయాజాలం
- 13 మంది అరెస్టు.. 24 మంది పరారీ
- విశ్రాంత ఏపీడీ మోహనరావు జైలుకు

న్యూస్‌టుడే, గాజువాక

దొడ్డిదారిన నకిలీ ధ్రువపత్రాలు, అలాట్‌మెంటు పత్రాలు సృష్టించారు.. అర్హులను పక్కన పెట్టేశారు.. చేతులు తడిపిన వారికి ఇళ్లను కేటాయించేశారు.. తీగ లాగితే డొంక కదిలిన చందంగా పాపం పండడంతో ప్రస్తుతం 13 మంది కటకటాల పాలయ్యారు. పెదగంట్యాడ మండల శివారు మదీనాబాగ్‌లో జీవీఎంసీ నిర్మించిన జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహ పథకంలో భారీ అవినీతి తొంగి చూసింది. రూ. 2.91 కోట్లు చేతులు మారినట్లు లెక్క తేలింది. ఈ వ్యవహారంలో కీలక పాత్రధారి, సూత్రధారి జోన్-5 యూసీడీ విభాగం ఏపీడీగా పనిచేసిన ఎన్‌కె మోహనరావు.. దిగువ స్థాయి సిబ్బంది ప్రమేయంతో అనర్హులకు ఇళ్లు కేటాయించి అడ్డంగా దొరికిపోయారు. ఇటీవలే ఆయన పదవీ విరమణ చేశారు. బుధవారం మోహన్‌రావు సహా యూసీడీ ఒప్పంద కార్మికుడు సూర్యప్రకాశరావు, అగనంపూడికి చెందిన వీరభద్రంతో పాటు మరో 10 మందిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానికంగా నెట్ సెంటర్ నడిపే సుహాసిని, కణితి కాలనీకి చెందిన


...మిగతా 7లో



అరెస్టయిన విశ్రాంత ఏపీడీ మోహనరావు

ఆహ్లాదం.. ఆనందం.. ఆదాయం!

"ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే అందాలకు కొదవ లేదు.. పర్యాటకంగా విశాఖను మరింత అభివృద్ధి చేస్తే ఎన్నో ఆకర్షణీయ ప్రాంతాలు అందుబాటులోకొస్తాయి. అప్పుడే ప్రజలకు ఆనందం... ఆహ్లాదం... ప్రభుత్వానికి ఆదాయం ఖాయం. దేశ, విదేశీ పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా వసతి సహా అన్ని ఏర్పాట్లూ చేస్తున్నాం." - పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకుడు రెడ్డి శ్రీరాములునాయుడు



ఈనాడు, విశాఖపట్నం

విశాఖ నగర, జిల్లా పరిధిలో కొత్త పర్యాటక ప్రాజెక్టులు, భవిష్యత్తు ప్రణాళికలను పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకుడు రెడ్డి శ్రీరాములునాయుడు బుధవారం 'ఈనాడు'కు వివరించారు. విశాఖ ప్రతిష్ఠ మరింత పెంచేలా పర్యాటక ప్రగతికి పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ముఖ్యాంశాలివి....

- అదే పర్యాటక మంత్రం
- రూ. 110 కోట్లతో అరకు టూరిజం సర్క్యూట్
- బౌద్ధ ఆరామాల పరిరక్షణకు బౌద్ధ క్షేత్ర వలయం
- 500 ఎకరాల్లో భీమిలి స్పెషల్ టూరిజం జోన్
- పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకుడు శ్రీరాములునాయుడు

ప్రశ్న: జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో పర్యాటక అభివృద్ధి లక్ష్యాలేమిటి? వీటి పూర్తికి తీసుకుంటున్న చర్యలు..?

జవాబు: ప్రాధాన్య క్రమంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 5 కోట్లతో లంబసింగిలో రిసార్ట్స్, రూ. 3 కోట్లతో డల్లాపల్లి రిసార్ట్స్, రూ. 2 కోట్లతో మంగమూరిపేట బీచ్, రూ. 1.50 కోట్లతో యారాడ బీచ్‌లో మౌలిక వసతుల కల్పన, రుషికొండ దక్షిణ భాగం అభివృద్ధి పూర్తి చేయాలని నిర్ణయించుకున్నాం. చింతపల్లి ...మిగతా 7లో

భారీ వర్ష సూచన

యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తుపాను హెచ్చరికల కేంద్రం సమాచారం ఇవ్వడంతో యంత్రాంగాన్ని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ...మిగతా 7లో

కంట్రోల్ రూమ్ నెంబర్లు

టోల్ ఫ్రీ నెంబరు: 1077, 1800-4250-0002

ఇతర ఫోన్ నెంబర్లు: 9849913705, 0891-2735606, 0891-2735665

ఉద్యోగాల పేరిట కోట్లు కాజేశారు!

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి తమ నుంచి ఓ వ్యక్తి రూ. కోట్లు వసూలు చేసి మోసం చేశాడని గాజువాకకు చెందిన పలువురు బాధితులు ఆరోపించారు. బుధవారం నగర పోలీసు కమిషనర్ కార్యాలయానికి వచ్చిన బాధితులు ముందుగా సంయుక్త పోలీసు కమిషనర్(జేసీపీ) డి.నాగేంద్రకుమార్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆయన సానుకూలంగా స్పందించి, గాజువాక పోలీసు స్టేషన్‌కి వెళ్లి మరోమారు ఫిర్యాదు చేయాలని సూచించారని తెలిపారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ.. గాజువాక సమీపంలోని అక్కిరెడ్డిపాలెం, పంచవటి టౌన్‌షిప్‌లో నివసిస్తోన్న జాజుల సత్యారావు డాక్‌యార్డ్ రిటైర్డ్ ఉద్యోగిగా చెలామణి అవుతూ.. మధ్యవర్తులను పెట్టుకుని యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్ల నుంచి డాక్‌యార్డ్, స్టీల్‌ప్లాంట్, ఎన్‌ఏడీ వంటి ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలను ఇప్పిస్తానని సత్యారావు యువతకు వల వేస్తున్నారన్నారు. ఒకొక్కరు ఉద్యోగ స్థాయిని బట్టి రూ. 2 లక్షల నుంచి రూ. 16 లక్షల వరకూ ఇచ్చామని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలో సుమారు 200 మంది నుంచి నుంచి సత్యారావు రూ. 8 కోట్లు తీసుకున్నారన్నారు. డబ్బు తీసుకుని నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని గ్రహించి గాజువాక పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చినా అక్కడి సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నగదు ఇచ్చే సమయంలో సత్యారావు తమకు చెక్కులు, ప్రామిశరీ నోట్‌లు, బాండ్ పేపర్‌లను కూడా రాసి ఇచ్చారన్నారు. తమ విద్యార్హత పత్రాలు కూడా తీసుకొని తిప్పిస్తున్నాడన్నారు. ఆయన కుటుంబ సభ్యులు కూడా ఈ కుట్రలో భాగస్వాములుగా ఉన్నారన్నారు. తాము అందినచోట్లా అప్పులు చేసి ఆ సొమ్మును ఇచ్చామని, వాటిని తీర్చలేక మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సత్యారావు భార్య సత్యవతిని రెండో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ ఆమె మాట్లాడుతూ తాము 200 మంది వద్ద డబ్బులు వసూలు చేయలేదని, కొందరి నుంచి తీసుకున్న సొమ్ముకు ప్రామిసరీ నోట్‌లను కూడా ఇచ్చామన్నారు. మధ్యవర్తులుగా వ్యవరించిన వారు సొమ్మును కాజేశారని చెప్పారు.



నగర పోలీసు కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న బాధితులు

దాచుకున్న సొమ్ము మొత్తం పోయింది..

జాజుల సత్యారావు నాకు మధ్యవర్తుల ద్వారా పరిచయమయ్యారు. డాక్‌యార్డ్‌లో ఉద్యోగం ఇస్తానని 2015 ఆగస్టులో రూ. 5 లక్షలు, విద్యార్హత ధ్రువపత్రాలను తీసుకున్నారు. నాటి నుంచీ నేను తిరుగుతూనే ఉన్నాను. ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్ట దాచుకున్న సొమ్మును సత్యారావుకు ఇచ్చాను. ఇప్పుడు మోసపోయాను.

–ఎం.సంతోష్‌కుమార్, బాధితుడు

రూ. 8 లక్షలు చెల్లించాను..

డాక్‌యార్డ్ ఉద్యోగం ఇస్తానని నమ్మించి నా వద్ద గత డిసెంబరులో సత్యారావు రూ. 8 లక్షలు తీసుకున్నాడు. అప్పటినుంచి అతని ఇంటి చుట్టూ ఎన్నిసార్లు తిరుగుతున్నా కనిపించలేదు. గాజువాక పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు ఇచ్చినా తీసుకోలేదు. ఇప్పటికే ఒక ఫిర్యాదు మీద కేసు పెట్టామని, దానిపై విచారణ జరుగుతోందన్నారు. ఇక మీ ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదన్నారు. దీంతో అక్కడ న్యాయం జరగదని భావించి సీపీ కార్యాలయానికి వచ్చాం.

–జి.లక్ష్మీ కాంతం, బాధితురాలు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆకర్షణీయ ప్రాజెక్టు పనులు పూర్తయితే విశాఖ అద్భుత నగరంగా రూపుదిద్దుకుంటుందని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ అన్నారు. ఆకర్షణీయ పథకం పనులు గడువులోగా ఒక్కొక్కటిగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇప్పటికే సౌర విద్యుత్తు ఫలకాలు అమర్చడం, ఆకర్షణీయ పాఠశాలల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించిన కమిషనర్ పలు వివరాలను వెల్లడించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. – న్యూస్‌టుడే, కార్పొరేషన్

ఒక్కొక్కటిగా 'ఆకర్షణీయ' పనులు

అన్నీ పూర్తయితే అద్భుత నగరంగా విశాఖ
ప్రాజెక్టులు దశలవారీగా ప్రజల చెంతకు
కమిషనర్ హరినారాయణన్ వెల్లడి

అందుబాటులో నిధులు

ఆకర్షణీయ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వం రూ. 194 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేసింది. ఆయా నిధులు ప్రాజెక్టు మానిటరింగ్ సెల్(పీఎంసీ) ఖాతాలో ఉన్నాయి. పనులకు సంబంధించి టెండర్లు, రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్(ఆర్ఎఫ్‌పీ) స్థాయిలో ఉన్నాయి. జీవీఎంసీ పాఠశాలలు 144 భవనాలపై సౌర ఫలకాల ఏర్పాటు ప్రాజెక్టును ఇటీవలే ప్రారంభించాం.

పథకాలన్నీ విశాఖ స్థాయిని పెంచేవే...

విశాఖ ప్రజల కోరిక మేరకు ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ, భూగర్భ విద్యుత్తు వ్యవస్థ, సముద్ర తీర పరిరక్షణపై దృష్టి పెడుతున్నాం. 'ఆకర్షణీయ అభివృద్ధి పరిధి(ఏబీడీ)' ప్రాంతంలో 23 ప్రాజెక్టులు, నగరమంతా వర్తించేలా నాలుగు ప్రాజెక్టులను రూపకల్పన చేస్తున్నాం. ఏబీడీలో 24 గంటల నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, వర్షపునీటి పారుదల, రహదారి పక్కన కాల్వలు, నీటి పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణ, ఉద్యానవనాలు, రహదారి పక్కన అభివృద్ధి పనులు, సామాజిక మరుగుదొడ్లు, ఆకర్షణీయ ట్రాఫిక్ నియంత్రణ, జీవీఎంసీ పాఠశాలల అభివృద్ధి, నడక మార్గాల అభివృద్ధి, ఇ-రిక్షాల ఏర్పాటు, మల్టీ లెవల్ కార్‌పార్కింగ్, సోలార్ రూఫ్‌టాప్, స్మార్ట్ మీటరింగ్, అందరికీ ఇళ్లు, బీచ్ సుందరీకరణ, వుడా పార్కు అభివృద్ధి, వీధుల్లో సౌర దీపాల ఏర్పాటు, ఎల్ఈడీ దీపాలను సెంట్రల్లీ కంట్రోల్డ్ మానిటరింగ్ సిస్టమ్(సీసీఎంఎస్) అభివృద్ధి చేయనున్నాం. ఇవన్నీ నగర స్థాయిని పెంచుతాయి. కొత్త రూపును తీసుకొస్తాయి. జగదాంబ, వుడా కాంప్లెక్స్, బీచ్‌రోడ్డులలో మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌ను ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం(పీపీపీ) ద్వారా చేపడతాం. నగరమంతటికీ వినియోగపడేలా కాలుష్య నియంత్రణ వ్యవస్థ, విపత్తుల నిర్వహణ వ్యవస్థ, భూగర్భ విద్యుత్తు తీగల ఏర్పాటు, సముద్ర తీర పరిరక్షణ ప్రాజెక్టులు చేపడుతున్నాం.



కమిషనర్ హరినారాయణన్

వచ్చే ఫిబ్రవరికి కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్...

కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ కోసం ఈ ఏడాది మే 18న ఒప్పందం చేసుకున్నాం. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా దీన్ని పూర్తి చేస్తాం. స్మార్ట్ పోల్స్, సెన్సార్ల ఏర్పాటు, జీపీఎస్‌తో నడిచే బస్సులు, వాటి వివరాలను తెలిపేలా స్మార్ట్ బస్‌స్టాప్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటు, 42 ఆర్టీసీ బస్‌స్టాప్‌ల ఆధునికీకరణ తదితరాలు అందుబాటులోకి వస్తాయి.

ఆకర్షణీయ తరగతి గదులు...

జీవీఎంసీలోని పాఠశాలల్లో ఆకర్షణీయ తరగతులు డిసెంబరు 2017కు పూర్తిచేస్తాం. ఉపాధ్యాయులకు శిక్షణ మరో రెండు వారాల్లో పూర్తిచేస్తాం. జీవీఎంసీ పాఠశాలల్లో 150 తరగతి గదులు రూ. 3.30 కోట్లతో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తాం. రూ. 7.62 కోట్లతో 22 జీవీఎంసీ పాఠశాలల భవనాలపై 1.5 మెగావాట్ల విద్యుత్తు ఉత్పతి చేస్తాం. డిసెంబరు కల్లా వాటిని అందుబాటులోకి తీసుకువస్తాం. మొత్తం 144 పాఠశాలల భవనాలపై రూ.1.24 కోట్లతో సౌర పలకలు ఏర్పాటు చేసి 0.215 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తాం. ఏడు మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ముడసర్లోవ రిజర్వాయర్, రైవాడ కాలువలపై ఏర్పాటు చేస్తాం. ప్రస్తుత విద్యుత్తు ఉత్పత్తిలో 25 శాతం సౌర విద్యుత్తు వినియోగమయ్యేలా చేస్తాం.

ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూపు...

ఇటీవల ప్రభుత్వం జీవీఎంసీలో ఉండాల్సిన వార్డుల సంఖ్యను 81గా పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వెలువడలేదు. దీనిపై సమాచారం కూడా ప్రభుత్వం అడగలేదు. దీంతో ఎలాంటి చర్యలు ప్రస్తుతానికి చేపట్టలేదు. వార్డులు విభజనకు సంబంధించి ఉత్తర్వులు వెలువడలేదు.

స్వచ్ఛసర్వేక్షణ్-2018పై దృష్టి...

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించి 2018లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నాం. ఘనవ్యర్థాల నిర్వహణపై గత నాలుగేళ్లుగా ప్రత్యేక దృష్టి పెట్టాం. 20 ఎకరాలలో సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్లింగ్ పనులు జరుగుతున్నాయి. చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తికి సంబంధించి ఏజెన్సీకి కాపులుప్పాడలో భూమి కేటాయించాం. వారు పనులు చేపడుతున్నారు. నగరంలో అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ఇప్పటికే సర్వే పూర్తి చేసాం. 25 ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి అవకాశాలను పరిశీలిస్తున్నాం.

ఎలా కట్టారు... ఏం మాయ చేశారు...?

అనధికార భవన నిర్మాణాలపై అనిశా ఆరా   గాజువాకలో మూడు నిర్మాణ భవనాల తనిఖీ

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక హౌస్ కమిటీ పరిధిలోని భూముల్లో అనధికార భవన నిర్మాణాలపై అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. నిబంధనలు ఉల్లంఘించి బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అనిశా డీఎస్పీ రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సీఐలు రమణమూర్తి, గణేష్, ఇతర సిబ్బంది పరిశీలన జరిపారు. పాతగాజువాక, కొత్తగాజువాక, ప్రధాన రహదారిలో మొత్తం మూడు కమర్షియల్ భవనాలను పరిశీలించి సంబంధిత, యజమానులను ప్రశ్నించారు. ప్లాన్ అప్రూవల్ లేకుండా నిబంధనలు ఉల్లంఘించి ఎలా నిర్మిస్తున్నారు...? జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను కలిశారా...?, నిర్మాణాల వెనుక ప్రోత్సహం ఎవరిది..? వంటి పశ్నలకు సమాధానారా రాబట్టినట్లు సమాచారం.

ఉల్లం'ఘనులు'..: కొత్తగాజువాకలో సర్వే నెంబరు 48/6లో 572 చదరపు గజాల విస్తీర్ణంలో జీ ప్లస్-4 కమర్షియల్ భవనంలో అధికారులు అన్ని అంతస్తులను పరిశీలించారు. సంబంధిత యజమాని నుంచి ప్లాన్ నకలు, జీవీఎంసీకి చెల్లించిన ఫీజు రశీదులు, రిటన్‌ప్లాన్ పత్రాలను తీసుకున్నారు. వాటిల్లోని పూర్తి వివరాలు తెలుసుకునేందుకు జోనల్ కమిషనర్ ఆర్. సోమన్నారాయణతో డీఎస్పీ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడారు. కమర్షియల్ భవనాల ప్లాన్‌కు సంబంధించి ఫీజు కట్టించుకుని ప్లాన్లను రిటర్న్ చేస్తుంటామని, అక్రమ నిర్మాణాలని తేలితే పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందితో తొలగింపులు చేపడుతున్నామని జెడ్సీ వివరించారు.



నిర్మాణ వివరాలపై ఆరా తీస్తున్న అనిశా అధికారులు

ఆ తర్వాత పట్టణ ప్రణాళిక విభాగం డీసీపీ రాంబాబు నుంచి రామకృష్ణ ప్రసాద్ మరికొన్ని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాతగాజువాక కూడలిలో జీ ప్లస్-3 భవనం, పక్కనే ఉన్న మరో భవన నిర్మాణాలపై ఆరా తీసి కీలక పత్రాలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జోన్-5లో అనధికార నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందిందని, వాటిని పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించామన్నారు. అధికారులు ప్లాన్‌ను తిరస్కరించినా.... అదనపు నిర్మాణాలు చేపట్టడం, నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. అలాంటి ఘటనపై పూర్తి వివరాలు సేకరించి.... నివేదికను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రదేశాల్లో భారీ భవంతులు నిర్మించేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఈ పరిణామం పట్టణ ప్రణాళిక విభాగంలో కలకలం రేపింది.

సిట్ బృందం క్షేత్రస్థాయి పరిశీలన

కొమ్మాది, న్యూస్‌టుడే: పూర్వీకుల నుంచి తమ ఆధీనంలో ఉన్న భూమిని తప్పుడు పత్రాలతో తమదంటూ కొందరు వెళ్లగొట్టారని తన భర్తను కూడా వారే మాయం చేసి ఉంటారనే అనుమానంతో ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై సిట్ బుధవారం విచారణ చేసింది. కొమ్మాది సర్వే సంఖ్య 36/2లో 14.64 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో 4.64 ఎకరాలను తరతరాలుగా అనుభవిస్తున్నామని సారిపిల్లి బంగారమ్మ కుటుంబసభ్యులు పేర్కొన్నారు. 2008లో కొందరు వ్యక్తులు రౌడీలతో వచ్చి తమను బెదిరించి భూమి నుంచి నెట్టేశారని, అప్పట్లో పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. సిట్ బృందం ఆ వివరాలు నమోదు చేసుకుంది. ఈ భూమి తమదంటున్న వారి వద్ద పత్రాలు కూడా పరిశీలిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఎవరి ఆధీనంలో ఉన్నా ఈ భూమి ప్రభుత్వానికి చెందినదని దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఆర్ఐ పి. శ్రీధర్, సర్వేయరు కె.అప్పన్న తదితరులు పేర్కొన్నారు.

ఎన్‌వోసీపై సిట్ బృందం పరిశీలన

కొమ్మాది/మధురవాడ, న్యూస్‌టుడే: మాజీ సైనికునికి ఇచ్చిన భూమికి సంబంధించి నిరభ్యంతర ధ్రువపత్రం జారీపై సిట్ బృందం బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. బక్కన్నపాలెం సర్వే సంఖ్య 43/2లో 4.88 ఎకరాల భూమిని ప్రభుత్వం ఓ మాజీ సైనికునికి కేటాయిస్తూ పట్టా మంజూరు చేసింది. దీనిపై చినగదిలి తహసీల్దారు కార్యాలయం ఎన్‌వోసీ జారీ చేసింది. ప్రస్తుతం ఆ భూమిలో ఓ సంస్థ బహుళ అంతస్థుల గృహసముదాయం నిర్మిస్తోంది. ఈ ఎన్‌వోసీ జారీలో తెర వెనుక వ్యవహారాలు ఏమైనా జరిగాయా? అన్న కోణంలో సిట్ పరిశీలన చేసింది. సిట్ డీఎస్పీ ఎన్.విష్ణు, సీఐ స్వామినాయుడు, తహసీల్దారు భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు ముక్తేశ్వరరావు, ఆర్ఐ రవిశంకర్, సిట్ సర్వేయరు సింహాచలం, మండల సర్వేయరు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ బృందం నిర్మాణ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించింది. భూమికి సంబంధించిన పత్రాలతో సిట్ కార్యాలయానికి రావాలని ఆదేశించింది. ఇదే విషయమై గతంలో ఏసీపీ కె.రంగరాజు, నాగేశ్వరరావులతో కూడిన బృందం కూడా పరిశీలన చేసింది.



ఎన్‌వోసీ ఇచ్చిన స్థలంలో బహుళ అంతస్థు భవనాన్ని నిర్మిస్తున్న ప్రతినిధులను ప్రశ్నిస్తున్న సిట్ డీఎస్పీ విష్ణు

విశాఖ నగరాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆర్కేబీచ్ నుంచి సుమారు 12 కి.మీ. దూరంలో ఉన్న రుషికొండ బీచ్‌లో సుమారు రూ.3 కోట్లు వెచ్చించి సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం నిశ్చయించింది. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు పర్యాటక శాఖ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో సంబంధిత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో రుషికొండ బీచ్ ప్రాంతాలను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు టూరిజం బోటింగ్ కేంద్రాన్ని అభివృద్ధి చేసి జట్టీ ఏర్పాటు తదితర వాటిపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు ఇటీవల సర్వే కూడా చేపట్టారు. –సాగర్‌నగర్, న్యూస్‌టుడే

- వచ్చేనెలలో వినియోగంలోకి టెన్‌షీటరు పడవ
- రుషికొండ బీచ్‌లో పర్యాటక బోటింగ్ కేంద్రం అభివృద్ధికి చర్యలు
- సర్వే చేపట్టిన ఇంజినీరింగ్ అధికారులు

సాగరంలోకి వెళ్లొద్దామా!



రుషికొండ బీచ్‌లో టెన్ షీటరు పడవ

ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే ఏ సముద్రతీరంలో లేని విధంగా అన్ని రకాల టూరిజం పడవలు నడిపేందుకు రుషికొండ బీచ్‌లోనే అనువైన వాతావరణం ఉందని అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో రెండు స్పీడు, స్కూటర్ పడవలను చాలాకాలంగా నడుపుతున్నారు. ఈ బోట్ల ద్వారా సముద్రంలో విన్యసించాలంటే టికెట్ ధరలు ఎక్కువగా ఉన్నాయని పలువురు సందర్శకుల్లో అభిప్రాయం ఉంది. స్పీడుబోటు ద్వారా సముద్రంలో ముగ్గురు విహరించాంటే రూ.360 చెల్లించాలి. అదే ఒకర్రికైనా అంతే మొత్తం తప్పనిసరిగా చెల్లించాలి. అదే స్కూటర్ పడవ ద్వారా రూ.300 చెల్లించి ఒకరు మాత్రమే సముద్రంలో చుట్టి రావొచ్చు. ఈ ధరలు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కాస్త భారంగానే ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పర్యాటక పడవల ద్వారా ఆదాయం

(వర్షాలు, తుపాన్లు, ఇతర ప్రకృతివైపరీత్యాల సందర్భాల్లో మినహాయించి)

రుషికొండ బీచ్‌లో.... ★ శని, ఆది వారాలతో కలుపుకొని ఇతర పండగలు సెలవుదినాల్లో.. రోజూ సుమారు రూ.18 వేల నుంచి 20 వేల వరకు ★ మిగిలిన సాధారణ దినాల్లో రోజూ.. ..దాదాపు రూ.7 వేల నుంచి రూ.9 వేల వరకు

ఫిషింగ్ హార్బర్‌లో.... ★ శని, ఆది వారాలతో పాటు పండగలు, ఇతర సెలవురోజుల్లో.. రూ.30వేల పైమాటే.. ★ సాధారణ రోజుల్లో రూ.15వేలు పైబడి ఉంటుందని అధికారుల అంచనా...

ఫిషింగ్ హార్బర్ తరహాలో...

నగరంలోని ఫిషింగ్‌హార్బర్ వద్ద సముద్రంలో 40 మంది విహరించే విధంగా పర్యాటక పడవను నడుపుతున్నారు. ఈ పడవ ద్వారా విహరించాలంటే పెద్దలకు రూ.90, పిల్లలకు రూ.70 చెల్లించాలి. ఫిషింగ్ హార్బర్ మాదిరిగానే పదిమంది విహరించేందుకు వీలుగా సుమారు రూ.10 లక్షలు వెచ్చించి ఆరునెలల క్రితమే టెన్ షీటర్ పడవను రుషికొండ బీచ్‌కు రప్పించారు. ఈ పడవ నడపాలంటే ఫిషింగ్‌హార్బర్ తరహాలో జెట్టీ ఉంటేనే వీలుంటుంది. జట్టీ నిర్మిస్తే ఇప్పటికే అందుబాటులో ఉన్న స్పీడు, స్కూటర్ పడవల ద్వారా విహరించే వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. సంబంధిత బోట్లలో సముద్రంలో విన్యసించేవారు రెండడుగులకు పైగా నీటిలో దిగి బోటు ఎక్కాలి. ఈ సమయంలో దుస్తులు తడిచిపోవడం, కెరటాల తాకిడి తదితర కారణాలతో అసౌకర్యానికి గురవుతున్నారు. అదే జెట్టీ నిర్మిస్తే వీరు కూడా నేరుగా ఆయా బోట్లలోకి ప్రవేశించే వీలు కలుగుతుంది.



బోటింగు కేంద్రం ఏర్పాటుపై పర్యాటక అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ (పాతచిత్రం)



జెట్టీ అభివృద్ధికి సర్వే నిర్వహించిన రాళ్ల ప్రాంతం

పడవలు నడిపేందుకు అనుకూలం

ఈ విషయమై టూరిజం శాఖ డివిజనల్ మేనేజర్ టి.వి. సుదర్శనరావు, బోటింగ్ కేంద్రం మేనేజర్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సందర్శకుల ప్రయోజనార్థం స్థానిక బీచ్‌లో వచ్చే నెలలోనే సంబంధిత టెన్‌షీటర్ పడవ వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు చెన్నై ప్రాంతం నుంచి స్టీరింగ్, పడవ లోపల పలు ముఖ్య సాంకేతిక సామగ్రిని రప్పిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో రుషికొండ బీచ్‌లో మాత్రమే పర్యాటక పడవలు నడిపేందుకు వీలుగా అనువైన విశాల సముద్రతీరం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇక్కడ బోటింగ్ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ఇంజినీరింగ్ విభాగాధికారుల సహకారంతో ప్రణాళిక రూపొందించామన్నారు.

రెవెన్యూ వ్యవస్థ సంస్కరణకు మేధోమథనం జరగాలి



మాట్లాడుతున్న ఎపిహెచ్ఆర్‌డి అదనపు డైరెక్టర్ జనరల్ కె.బి.ఎన్.చక్రవర్తి, జేసీ సృజన తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రెవెన్యూ చట్టాలను, ఆ వ్యవస్థను నేటి పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్ కె.బి.ఎన్.చక్రవర్తి అన్నారు. దీనికోసం సంస్కరణలు అవసరమన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'రెవెన్యూ వ్యవస్థ-సంస్కరణలు' అంశంపై బుధవారం జరిగిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ వ్యవస్థలో మార్పు తేవాలంటే లోతైన మేధోమథనం జరగాలన్నారు. సర్వే రికార్డులు ఎంత పక్కాగా ఉంటే రెవెన్యూ వ్యవస్థ అంత పటిష్ఠంగా ఉంటుందన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణల ద్వారా తెచ్చే ఏ మార్పయినా అధికశాతం మంది ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలన్నారు. ఇన్‌ఛార్జి డీఆర్వో సత్తిబాబు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో మార్పులు తేవడానికి మాజీ ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు ఎంతో కృషి చేశారని, ఆయన జయంతి రోజున తేదల్చిన సంస్కరణలపై చర్చించడం మంచి పరిణామమన్నారు. వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, ఉప కలెక్టర్ల నుంచి ఆయన అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో సర్వేశాఖ సహాయసంచాలకులు మనీషా త్రిపాఠి, ఉప కలెక్టర్ జవహర్‌లాల్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



Obituary



Dr. K. Sugunakar Rao M.S (gen)
Associate Professor of General Surgery.
DOB: 2-9-1974 DOD: 14-8-2017

you remained as an embodiment of all that is Soft, Simple, Noble, Caring & Giving.
You remain in our hearts forever

From: **Andhra Medical College - 1991 batch**

రైల్వే శ్రామిక్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



బి.దామోదరరావు

కరాస: ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం మర్రిపాలెంలో నిర్వహించిన సంఘం సభ్యుల సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బి.దామోదరరావు, ప్రధాన కార్యదర్శిగా పి.కె.పట్నాని, వర్కింగ్ అధ్యక్షునిగా ఎ.కె.పాదీ, ఉపాధ్యక్షులుగా వి.ఎస్.చక్రవర్తి, ఎం.రవి, సహాయ ప్రధాన కార్యదర్శులుగా ఎన్.ధర్మరాజు, జి.శ్రీరామ్మూర్తి, బి.సోమేశ్వరరావు, ఇ.సుధీర్‌కుమార్, బి.వి.రమణ, సంయుక్త కోశాధికారిగా కె.సూర్యప్రకాశ్ ఎంపికయ్యారు. రైల్వేలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తామని నూతన సభ్యులు ప్రకటించారు.

నేడు మంత్రి నారా లోకేష్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 24న గురువారం విశాఖ నగర పర్యటనకు రానున్నారు. హైదరాబాద్ నుంచి ఉదయం 7.15 గంటల విమానంలో విశాఖకు వస్తారు. 8.15 గంటలకు నోవాటెల్ హోటల్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి రేసపువానిపాలెంలో టెక్ మహీంద్ర కొత్తగా నిర్మించిన భవంతిలో 8 ఐటీ పరిశ్రమల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.45 గంటలకు పోర్టు అతిథి గృహానికి చేరుకుని మధ్యాహ్న భోజనం చేస్తారు. అనంతరం 2 గంటలకు పార్కు హోటలుకు వెళతారు. తొలుత కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో భేటీ అవుతారు. ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా కల్పించనున్న మౌలికవసతులపై చర్చిస్తారు. అనంతరం రియల్ ఎస్టేట్ డెవలపర్స్, పరిశ్రమల సంఘాల ప్రతినిధులతో సమావేశమవుతారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జాతీయరహదారి లంకెలపాలెం కూడలిలో బుధవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్సై సి. హెచ్. రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాని, నిబంధనలకు విరుద్ధంగా ముందు సీటులో ప్రయాణికులను కూర్చోబెట్టుకుని డ్రైవింగ్ చేయరాదన్నారు. నో పార్కింగ్ జోన్‌లో ఆటోలు నిలిపినా, మద్యంతాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

వేపగుంట: వర్షాకాలంలో పారిశుద్ధ్య కార్మికులు తప్పకుండా రెయిన్‌కోట్లను ధరించి విధులకు హాజరుకావాలని ప్రజారోగ్య విభాగ అధికారిణి కె.వి.జ్యోతి అన్నారు. వర్షాకాలం సందర్భంగా జోన్-6 పరిధిలోని కార్మికులకు ప్రజారోగ్య విభాగం రెయిన్ కోట్లను మంజూరు చేసింది. దీనిలో భాగంగా 69వ వార్డు కార్మికులకు బుధవారం జోనల్ కార్యాలయంలో వీటిని పంపిణీ చేశారు. గురువారం అన్ని వార్డుల్లోని కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ చేస్తామని జ్యోతి తెలిపారు.

భారీ వర్షం.. ఇళ్లలోకి చేరిన నీరు


ఓ ఇంట్లోకి వర్షపు నీరు చేరిన దృశ్యం

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అప్పలనర్సయ్యకాలనీలోని ఇళ్లలోకి వర్షపునీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గృహ నిర్మాణదారులు రహదారులపై సామగ్రిని వదిలేయడంలో అది కాలువల్లోకి చేరింది. దీంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక పైకి పొంగి ఇళ్లలోకి ప్రవేశించింది. అధికారులు స్పందించి నిర్మాణ సామగ్రి కాలువల్లో చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కరాటేలో విద్యార్థిని ప్రతిభ


ప్రతిభ చూపిన విద్యార్థినితో ఉపాధ్యాయులు

పెందుర్తి, న్యూస్‌టుడే: స్థానిక భాష్యం పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న సీహెచ్. వేదసాయి కీర్తన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపిందని ప్రధానోపాధ్యాయుడు జె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 20వ తేదీన గాజువాకలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఆమె ప్రథమ స్థానం కైవసం చేసుకుందన్నారు. ఈ సందర్భంగా వేదసాయి కీర్తనను బుధవారం ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు విద్యుత్తు వినియోగదారుల సదస్సు

పెందుర్తి: తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ వినియోగదారుల వినతులు, సమస్యల పరిష్కార ఫోరం ఆధ్వర్యంలో ఆగస్టు నెలకు సంబంధించి గురువారం సదస్సు నిర్వహించనున్నట్లు పెందుర్తి ఏడీఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు పెందుర్తి ఉప కేంద్రం కార్యాలయంలో జరిగే ఈ సదస్సుకు విశ్రాంత జిల్లా న్యాయమూర్తి, సీజీఆర్ఎఫ్ అధ్యక్షుడు డి.ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. విద్యుత్తు వినియోగదారులంతా సదస్సులో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రీడా పాఠశాలకు విద్యార్థి ఎంపిక

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం తవ్వవానిపాలెం గ్రామానికి చెందిన వడిశల చంద్రశేఖర్ కడప క్రీడా పాఠశాలకు ఎంపికయ్యాడని మినర్వా పాఠశాల నిర్వాహకులు తెలిపారు. గుంటూరు ఆచార్య నాగార్జున వర్సిటీలో జూన్‌లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారన్నారు. విశాఖ జిల్లా నుంచి ముగ్గురు ఎంపిక కాగా, వారిలో ఒకరు తమ విద్యార్థి కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను పాఠశాల నిర్వాహకులు పైడంనాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.


చంద్రశేఖర్‌తో పైడంనాయుడు, తదితరులు

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించడమే మేలని పర్యావరణ నిపుణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తుండటంతో విగ్రహాల తయారీదారుల్లో, ప్రజల్లో మార్పు కనిపిస్తోంది. ఈ ఏడాది 100కి 25 శాతం మాత్రమే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమల తయారీ జరగగా, 75 శాతం మట్టితో తయారు చేస్తున్నారు. ఈ మార్పును చూసి పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన 25శాతం మందిలో కూడా వచ్చే ఏడాది మార్పు రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, వేపగుంట



ప్రహ్లాదపురంలో తయారవుతున్న 21 అడుగుల మట్టి విగ్రహం

మట్టి గణపతికి జై..

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కేవలం అచ్చు వేసి వేలకువేలు సులభంగా తయారు చేయవచ్చు. మట్టి విగ్రహాల తయారీలో అది సాధ్యం కాదు. ఒక్క బొమ్మపై ముగ్గురు కళాకారులు దృష్టి పెడితే కనీసం 15 రోజుల సమయం పడుతుంది. ప్రహ్లాదపురంలో 21 అడుగుల విగ్రహాన్ని ఆరుగురు కళాకారులు గత 10 రోజులుగా తయారుచేస్తున్నా ఇంకా పూర్తిస్థాయిలో సిద్ధం కాలేదు. మిగిలిన రెండు రోజుల్లో రాత్రింబవళ్లు పనిచేసి పూర్తి చేస్తామని కళాకారులు చెబుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమను కేవలం పౌడరు, అచ్చులు, చిన్నచిన్న వస్తువులతో సులభంగా తయారు చేసేయవచ్చు. మట్టిబొమ్మలకు గడ్డి, కర్రలు, మట్టి తీసుకురావాల్సి ఉంటుంది. ఈ ముడి సరకులు నగరంలో ఎక్కడా లభించకపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి తీసుకువస్తున్నారు. విగ్రహాలు మరింత ఆకర్షణీయంగా కనిపించాలంటే కోల్‌కతా మట్టిని వినియోగించాల్సి ఉంటుంది. మట్టిని అక్కడి నుంచి తీసుకురావడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది.

నిబంధనలతో తగ్గిన వ్యాపారం

పదేళ్ల కిందట తయారుచేసిన బొమ్మలకు గిరాకీ ఎక్కువగా ఉండేది. ప్రస్తుతం ప్రతిమలను తయారు చేయించే వారు ఎక్కువయ్యారు. నిర్వాహకుల్లో పోటీతత్వం పెరగడంతో బొమ్మల్లో నాణ్యత, ఆకర్షణీయత పెరిగింది. ఒక్కసారి కొనుగోలు చేయడానికి వచ్చిన వ్యక్తులు ప్రతీ ఏడాది తప్పకుండా తమ వద్దకే రావాలనే విధంగా నిర్వాహకులు తపిస్తున్నారు. గతంలో పెద్దగా నిబంధనలు లేకపోవడంతో వీధుల్లో కూడా చిన్నచిన్న బొమ్మలను పెట్టి వేడుకలను నిర్వహించేవారు. ఈ ఏడాది పోలీసులు నిబంధనలను కఠినతరం చేయడంతో చిన్న బొమ్మలతో వేడుకలను నిర్వహించుకునేవారు తగ్గారని, ఫలితంగా ఆర్డర్లు తగ్గిపోయాయని నిర్వాహకులు వాపోతున్నారు. చిన్న విగ్రహాల తయారీలోనే తమకు లాభం వస్తుందని అంటున్నారు.

పెరిగిన ధరలు

ఈ ఏడాది వినాయక విగ్రహాల తయారీకి అవసరమైన ముడి సరకుల ధరలు పెరగడంతో ఆ ప్రభావం ప్రతిమల ధరలపై పడింది. నాలుగు అడుగుల విగ్రహానికి రూ. 4 వేలు, 10 అడుగులు దాటిన విగ్రహాలు ఆకర్షణీయత, అలంకరణలను బట్టి సుమారు రూ. 10 వేల నుంచి రూ. 30 వేల వరకు ధర పలుకుతున్నాయి. విగ్రహం కావాల్సిన వారు కనీసం నెలరోజుల ముందుగా ఆర్డరు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ ప్రాంతాల్లో తయారీ

వేపగుంట, నాయుడు తోట, కృష్ణానగర్, వరలక్ష్మీనగర్, చీమలాపల్లి, ప్రహ్లాదపురం ప్రాంతాల్లో పలువురు నిర్వాహకులు వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు.


అమ్మకానికి సిద్ధమైన వినాయక విగ్రహాలు


బొమ్మలకు అలంకరణలో నిమగ్నమైన కళాకారులు

భక్తిభావంతో మెలగాలి..



మట్టి విగ్రహాలు తయారు చేయడం కష్టంతో కూడుకున్నది. వాటిని ఎంతో నిష్ఠతో మేము తయారు చేస్తాం. అయితే విగ్రహాలను తయారీ కేంద్రం నుంచి తీసుకెళ్లడానికి వచ్చే యువకుల్లో కొందరు మద్యం తాగి వస్తున్నారు. ఆ మత్తులో స్వామి విగ్రహాలను ఇష్టానుసారంగా వ్యానుల్లోకి ఎక్కించడంతో వాటికి ఎక్కడో ఒక చోట పగుళ్లు ఏర్పడుతున్నాయి. కొనుగోలుదారులు కంటే తయారు చేసిన మాకు బాధగా అనిపిస్తుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కాస్త గట్టిగా పట్టుకున్నా ఏమీకావు. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతీ ఒక్కరూ నిష్ఠతో తీసుకెళ్లాలి. గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించినప్పటి నుంచి నిమజ్జనం చేసే వరకు భక్తిభావంతో మెలగాలని కోరుతున్నాం. – *భాస్కర్, గణపతి విగ్రహాల నిర్వాహకుడు, వేపగుంట.*

అంగన్వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ పరవాడలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు రూ.20వేలు పంచాయతీ నిధులు వెచ్చించి వంటపాత్రలు, కుక్కర్లు, కంచాలు, గ్లాసులు తదితర సామగ్రిని సమకూర్చారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచి చుక్క రామునాయుడు ముఖ్య అతిథిగా హాజరై సామగ్రిని అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. అనంతరం స్వచ్ఛాంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేశారు. మాజీ ఉపసర్పంచి పోతల అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, వీఆర్వో సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.


అంగన్వాడీ సిబ్బందికి వంటపాత్రలు, కుక్కర్లు అందజేస్తున్న రామునాయుడు

పోగొట్టుకున్న ధ్రువపత్రాలు అందజేత

పెందుర్తి: పోగొట్టుకున్న ధ్రువపత్రాలను యువకుడికి ఓ మహిళ భద్రంగా అందజేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పెందుర్తి ఎస్సై మన్మథనావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వినోద్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వేపగుంట కూడలి సమీపంలో ధ్రువపత్రాల ఫైల్ జారి పడిపోయింది. అదే మార్గంలో వెళ్తున్న కనకలక్ష్మీ దాన్ని గమనించింది. చదువుకు సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర విలువైన పత్రాలు అందులో ఉండడంతో పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో అప్పగించింది. సీఐ మురళి ఆధ్వర్యంలో ఎస్సై మన్మథరావు ఆధార్ కార్డులో ఉన్న చరవాణి నెంబర్ ఆధారంగా యువకుడికి సమాచారం అందించారు. భద్రంగా ధ్రువపత్రాలు అందజేసిన కనకలక్ష్మీకి వినోద్ కృతజ్ఞతలు తెలిపారు.


పోలీసుల సమక్షంలో యువకుడికి ధ్రువపత్రాలు అందజేస్తున్న కనకలక్ష్మీ

పెందుర్తి

వర్షానికి కారిపోతున్న బస్‌షెల్టర్లు

న్యూస్‌టుడే - వేపగుంట, సబ్బవరం, పరవాడ



ఇదేం బస్‌షెల్టర్

నాయుడుతోటలో నిర్మించిన బస్‌షెల్టరు వర్షానికి కారిపోతోంది. ప్రయాణికులు తడిసిపోతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. షెల్టర్‌కు మరమ్మతులు చేయించాలి. **- బ్రహ్మానందరావు, నాయుడుతోట.**

సమాధానం: మీ ప్రాంతంలోని బస్‌షెల్టర్ విషయంపై బీఆర్టీఎస్ ప్రాజెక్టు అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం.
- ఎన్.శివాజీ, జోన్-6 జోనల్ కమిషనరు

స్పందనకు వందనం



ఎట్టకేలకు స్తంభం ఏర్పాటు

కృష్ణానగర్‌లో విద్యుత్తు స్తంభం పడిపోవడానికి సిద్ధంగా ఉందని, దాని పక్కన కొత్త స్తంభం ఏర్పాటుకు గొయ్యి తవ్వి వారం రోజులు అవుతున్నా పట్టించుకోలేదని స్థానికులు 'ఈనాడు' వాట్సాప్‌నకు తెలిపారు. దీనిపై ఈనెల 20న 'ఈనాడుమినీ'లో కథనం ప్రచురితమైంది. కథనానికి విద్యుత్‌శాఖ ఏఈ సురేశ్ స్పందించారు. బుధవారం సిబ్బందిని పంపించి కొత్త స్తంభం ఏర్పాటు చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రహదార్లపై గుంతలు



సబ్బవరం మండలం గుల్లేపల్లి ఎస్సీ కాలనీ వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై గుంత పడింది. రాత్రి వేళల్లో వాహనచోదకులు గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.
-శేఖర్, ఎస్సీ కాలనీ, గుల్లేపల్లి

అనకాపల్లి-ఆనందపురం రహదారిలో సబ్బవరం రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో పెద్ద గుంత పడింది. సుమారు నెలరోజులైనా ఎవరూ పట్టించుకోవడం లేదు. వాహదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.
-ఆర్. రామునాయుడు, సబ్బవరం



సమాధానం: రహదార్ల విషయాన్ని జిల్లా పరిషత్ సమావేశంలో చర్చించి, మరమ్మతులకు నిధులు విడుదల అయ్యేలా కృషి చేస్తా.
-గేదెల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు, సబ్బవరం

మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు

పెందుర్తి, వేపగుంట	90598 98721
సబ్బవరం	80085 74807
పరవాడ	99890 07614

రహదారి శిథిలం



పరవాడ మండలం ఊటగెడ్డ కూడలి నుంచి తానాం వెళ్లే రహదారి పలు ప్రాంతాల్లో శిథిలమైంది. రాత్రిళ్లు ద్విచక్రవాహనాలు గోతుల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి.
- నాగేంద్ర, వాడచీపురుపల్లి

సమాధానం: మీ ప్రాంతంలోని రహదారికి త్వరలోనే మరమ్మతులు చేయించడానికి చర్యలు తీసుకుంటాం.
- భోగలింగేశ్వరావు, ఏఈ, ఆర్‌అండ్‌బి

గుంతలు పడి.. రాళ్లుదేలి

పరవాడ మండలం వెన్నెలపాలెం నుంచి ఎన్టీపీసీ వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రహదారిపై గోతులు పడి రాళ్లు దేలడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు.
- శ్రీనివాస్, వెన్నెలపాలెం



సమాధానం: రహదారి విషయాన్ని పంచాయతీ రాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.
- హేమసుందర్రావు, ఈవోఆర్డీ, పరవాడ

పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **జయ జానకి నాయక**
స్క్రీన్ 2: **ఆనందోబ్రహ్మ**

గోపాలపట్నం సినిమాలు

నరసింహ(3డి): **జయ జానకి నాయక,** శ్రీనరసింహ: **ప్రతిక్షణం** సుకన్య: **రాజు నేనే మంత్రి** సౌజన్య: **ఫిదా,** శంకర: **లై,** సత్యం: **ఆనందోబ్రహ్మ ,** మౌర్య: **జయ జానకి నాయక**

గాజువాక సినిమాలు

కన్య: **ఆనందోబ్రహ్మ, శ్రీకన్య:** ఫిదా, **శ్రీకన్య హెవెన్:** దర్శకుడు, లక్ష్మీకాంత్: **నేనేరాజు నేనే మంత్రి,** లక్ష్మి: **నేనే రాజు నేనే మంత్రి,** విశేష్ : **వాసుకి,** మినీ మోహినీ: **ప్రతిక్షణం,** మోహినీ (35ఎంఎం): **లై,** మోహినీ (70ఎంఎం) : **జయ జానకి నాయక**

పర్యావరణ పరిరక్షణ... వినాయకుడి సందేశం

పెందుర్తి, న్యూస్‌టుడే: వినాయక వ్రతం ద్వారా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలనేదే భగవంతుడి సందేశమని నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి బండారు అప్పలనాయుడు అన్నారు. పెందుర్తి కూడలి వద్ద బుధవారం 71వ వార్డు జన్మభూమి కమిటీ సభ్యుడు వేగి శ్రీనివాసరావు, చిన అప్పలనాయుడు యువసేన ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ జరిగింది. బండారు అప్పలనాయుడు, తెదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు శరగడం చిన అప్పలనాయుడు, పెందుర్తి సీఐ జె.మురళి చేతుల మీదుగా స్థానికులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి ముమ్మన దేముడు, శరగడం నర్సమ్మ, అవగడ్డ స్వామినాయుడు, శరగడం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిమలను పంపిణీ చేస్తున్న బండారు అప్పలనాయుడు, శరగడం చిన అప్పలనాయుడు

నరవ (వేపగుంట), న్యూస్‌టుడే: ఈనెల 25న వినాయక చవితిని పురస్కరించుకుని అక్షర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో సుమారు 2వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పెందుర్తి సీఐ మురళి పాల్గొని స్థానికులకు మట్టి ప్రతిమలను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు డి.ప్రియబాంధవి, వ్యవస్థాపకులు ఇ.వి.రావు, డైరక్టరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

బెహరా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో సుమారు 3వేల మట్టిబొమ్మలను బుధవారం నరవలో పంపిణీ చేశారు. బెహరా విద్యాసంస్థల ఛైర్మన్ విజయ చైతన్య హాజరై స్థానికులకు బొమ్మలను అందజేశారు. కళాశాల అదనపు డైరక్టరు తరుణ్, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు లీలాప్రసాదు, శ్రీకాంత్, సుకన్య, ఎన్ఎస్ఎస్ పీవో కామేశ్వరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చవితి పందిరిరాట ఉత్సవాలు

వేపగుంట, న్యూస్‌టుడే : గోశాల దరి షిప్‌యార్డ్ లేఅవుట్ కాలనీలో, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాలకు పందిరిరాట నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పందిరిరాటు వేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు.



సుజాతనగర్ (పెందుర్తి): మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. బుధవారం సుజాతనగర్‌లోని ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పాఠశాల ఆర్ట్స్, క్రాఫ్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయిని యన్.రమాదేవి, ఆర్ట్స్ ఉపాధ్యాయిని బి.సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

లారస్ ల్యాబ్స్ 15వేల ప్రతిమల పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: ఈ నెల 25న వినాయక చవితిని పురస్కరించుకుని లారస్ ల్యాబ్స్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా 15వేల మట్టి గణపతి ప్రతిమలను తయారు చేయించి సిద్ధం చేసింది. ఈ మేరకు బుధవారం కంపెనీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ హెచ్‌ఆర్ అధ్యక్షుడు చావా నర్శింహారావు ప్రతిమల పంపిణీ ప్రారంభించారు. గత నాలుగు ఏళ్లుగా మట్టిగణపతి విగ్రహాలను పరిసర గ్రామాల్లో అందిస్తున్నామని, సంస్థలో పనిచేసే వారంతా మట్టి గణపతిలను ప్రతిష్ఠిస్తున్నారన్నారు. గురువారం పరవాడ, లంకెలపాలెం, లేమర్తి, అగనంపూడి, గాజువాక తదితర ప్రాంతాల్లో 10వేల ప్రతిమలను, అచ్యుతాపురంలో 5వేల ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. లారస్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఎస్.ఎస్.రావు, హెచ్‌ఆర్ జీఎం రామకృష్ణ, శ్రీనివాసరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.



ప్రతిమలను పంపిణీ చేస్తున్న నర్శింహారావు, ఎస్.ఎస్‌రావు

ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

చీమలాపల్లి (వేపగుంట), న్యూస్‌టుడే : ఎల్ అండ్‌టీ, ప్రయాస్ ట్రస్టు సంయుక్తంగా చీమలాపల్లిలో బుధవారం మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ట్రస్టు అధ్యక్షులు రష్మి చడ్డా, సమన్వయకర్త ఆదిత్య మాట్లాడుతూ మహిళలు ఈ కేంద్రాన్ని వినియోగించుకుని కుట్టులో శిక్షణ పొందితే స్వయం ఉపాధి ఏర్పరచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శిక్షకురాలు క్రాంతిప్రకాశ్, తెదేపా నాయకులు ఎస్.ప్రకాశరావు, ఎ.అప్పారావు, పి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కుట్టుశిక్షణ కేంద్రంలో పాల్గొన్న మహిళలు

టంగుటూరి.. ఆదర్శనీయులు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనీయులని సబ్బవరం మండల పరిషత్తు సూపరింటెండెంటు బాబూరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టంగుటూరి 145వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంఈవో ఆర్‌ఆర్‌కే నర్సింగరావు, ఈవోఆర్డీ కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సబ్బవరం డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి.నానాజీరావు ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు అధ్యాపకులు జి.గోపాల్‌నాయుడు, బి.రాజు, షర్మిల, ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.



సబ్బవరం మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

శిథిల కల్వర్టు.. ప్రమాదానికి తొలిమెట్టు

పరవాడ స్త్రీశక్తి భవనం సమీపంలో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా తయారైంది. కల్వర్టు రక్షణగోడ కుప్పకూలి ఆరు నెలలు గడిచినా పట్టించుకునే వారే కరవయ్యారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునే క్రమంలో కల్వర్టు వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ మార్గంలో రాకపోకలు సాగించడానికి భయాందోళన తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే ఇక్కడ పలు వాహనాలు బోల్తాపడి పలువురు గాయపడ్డారని, ఇకనైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి కల్వర్టు రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పరవాడ



CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABE... CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS ... ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATO...

BIRTHDAY GREETINGS



చిన్నారి మా పాప
పెరుమాళ్ళ లాశ్యశ్రీకి
జన్మదిన శుభాకాంక్షలు



చిరునవ్వుల సిరిమల్లెల, పరిమళాల విరిజల్లుల, తొలకరిలో పులకరించి, చిలుకవలె పలకరించి, సిరిమువ్వల సవ్వడితో, సిరుల వరాలు కురిపించే ముద్దుమురిపాల మా పాప లాశ్యశ్రీ తొలిపుట్టినరోజు మా అందరికీ పండగరోజు. పెద్దల అక్షింతలు లక్షింతలుగా, ఇంతింతై మరియు తానంతై, ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షలతో ఆశీర్వచనాలతో...
అమ్మ: శ్రీమతి పెరుమాళ్ళ లలిత
నాన్న: పెరుమాళ్ళ రమేశ్
తాతయ్య: పెరుమాళ్ళ నారాయణరావు
నాయనమ్మ: శ్రీమతి పెరుమాళ్ళ రాజేశ్వరి
పెద్దమ్మ: శ్రీమతి పెరుమాళ్ళ శ్రీలక్ష్మి
పెదనాన్న: పెరుమాళ్ళ అరుణ్‌సురేశ్
పెద్దన్న: కార్తీక్ అక్క: లోచన
చిన్నఅన్నయ్య: సాయినైతిక్
ఫోన్: 9704197782

PROFESSIONAL SERVICES

ASTROLOGY

కేరళ జోతిష్యాలయం పరమేశ్వరి పరమభక్త పండిత్ కుమారన్ స్త్రీ, పురుషులకు ఎటువంటి నిగూఢ సమస్యలున్న 5గం॥లలో పరిష్కారం ఉచితంగా చెప్పగలరు మరియు ఖచ్చిత పరిష్కారం చేయగలరు. ✆ 9743763667

REAL ESTATE

FLAT FOR SALE

2& 3 BHK Flats For Sale at Vuda Colony, Near Bangaramma Temple, Work in Progress 100% Vastu, Loan Facilities, Cont: 9959469405.

JOBS

SBI Life Required Business Advisors from Housewives/ Retd. Emp./ Pvt. Emp. for Getting Unlimited Income for Longerperiod. (Part-time/ Fulltime.) Contact: 93484 57821.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

AP 31 DP 0658, AP 31 DG 7682, AP 31 TG 3758, AP 31 DE 3652, AP 31 DP 1392, Appe Motor Bikes. Contact: Kanakadurga Finance Ltd., Narsipatnam. Cell: 9885535522.

కార్లు అమ్మకం (1) రెనాల్ట్ క్విడ్ పెట్రోల్‌వైట్ 2017 మోడల్ (2) మారుతీ ఆల్టో 800 పెట్రోల్ సిల్కీ-సిల్వర్ 2014 సంప్ర: ✆ 7337370011, 9951520510.

కార్లు అమ్మకం: (1) మారుతి వేగనార్ (2) ఫోర్స్- తుఫాన్ (3) మారుతీ ఆల్టో 800 (4) ఫోర్డ్‌ఫిగో (5) ఇండికావిస్టా (6) టాయోటా ఇతియోస్ అమ్మకం. సంప్ర॥ ✆ 92466 11933, 84669 91133.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥ ✆ 97059 29922.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

ప్లాస్టిక్ పరిశ్రమ: మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ప్రై॥, ✆ 99851 82315.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 57530.

పేపర్ ప్లేట్స్ టి కాప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 73370 41857.

Blue Pay Max కంపెనీ ద్వారా HDFC లేదా Yes బ్యాంక్ షాపింగ్ కార్డు తీసుకొంటే జీవితం కాలం లక్షలలో సంపాదన. సెల్: 9346381025.

WANTED

Wanted Hotel with Restaurant for Long Lease in Visakhapatnam or Vizianagaram Contact: 0891-6666202 (10AM - 7PM only)

BOOK YOUR CLASSIFIED

గమనిక: ఆదివారం రోజున క్లాసిఫైడ్ ప్రకటన కావలసినవారు శుక్రవారం సాయంత్రం 7గం॥ల లోపు ఇచ్చి, సహకరించవలసినదిగా కోరుచున్నాము.

UPTO 5 LINES - 510/-
3 ADS SPL. PACKAGE - 1300/-
5% GST అధనం

Please Call:
80085 97604, 80087 09365

FOR SALE

Closing Shop furniture, AC, Computers, Inverter, Counters for sale all in good condition 2 yrs. only ✆ 8501836070.

CONSULTANCY SERVICES

Srikiran Tax Consultants offers GST Registration, GST Returns Filling, Income Tax Returns & other Financial Services. Cell: 8555075930.

EDUCATION

3 నెలల్లో 10th, Inter, Degree, PG, Diploma, B.Tech, B.Pharmacy, Ph.D, B.Ed, MBA, MCA, Hotel Management C-Cube, Vizag. ✆ 9573911146.

HOME TUTIONS

GNR Home Tuitions / Institute IIT / BITSAT / NEET, LKG - XII, New batches start cmng 1st & 2nd Year & NEET Longterm, A/C Classes 9989399329, 9441716866.

JOB TRAINING

ఉచిత కంప్యూటర్ శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు Animation (Modeller) & డాటాఎంట్రీల్లో శిక్షణిచ్చి ఉపాధి కల్పించబడును. ✆ 77028 77622, 97046 63975.

HEALTH CARE

సెక్స్ సమస్యా? సెక్స్‌పవర్ పెంచుకొనుటకు, సెక్స్, మానసిక - జీవిత సమస్యలకు అద్భుత పరిష్కారం. త్రాగే వ్యక్తికి తెలియకుండా మందు (ఆల్కహాల్, డ్రగ్స్) మాన్పించబడును. Mind Power. జగదాంబ జం॥, లేపాక్షి ప్రక్కన. ✆ 8885555513.

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికే సాధ్యమవుతున్న రిజల్ట్స్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫిట్‌నెస్ & మోడల్ షేప్‌తో. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Control Corporation WHO Fellowship ద్వారా, విదేశాలలో CFTRI మైసూరులో శిక్షణ M.Sc డిగ్రీ కీటక శాస్త్రవేత్త పర్యవేక్షణలో చెదల నివారణ. ✆ 9490753390.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Heavy Duty Corrugation Box Making Machinery Complet Line @ Autonagar, Gajuwaka. Cell: 91339 44583.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122 / 9640751122.

శ్రీనివాస ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9603323355 / 9951803355.

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

వృద్ధాప్యం పక్షవాతం సైకో మంచాన ఉన్నవారికి 24గం॥ ఆయా మెడికల్ నర్సింగ్ ఫిథెరఫి మీఇంటి వద్ద/ మీ ఈస్ట్‌పాయింట్‌కాలని భవానీఓల్డేజ్ హోమ్‌లో ✆ 8885258684.

REAL ESTATE

FLAT FOR SALE

1350 Sft 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

New Car+ New Flat= 25 Lakhs in Home Loan Mela @ Kanithi Road Gajuwaka. 100% Bank Loan. ✆ 97034 00018.

Mini Gated Community @ Madhurawada 1400 SFt 5th floor W/F 3BHK semi furnished ready to occupy (www.srisanthi.com) Contact: 8886444000.

HOUSE FOR SALE

అనకాపల్లి ఆనందిని హోమ్స్‌లో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి Cont: 9502839924, 9848039898.

ఆనందపురం హైవేకి 0.5 KMలో ఇండివిడ్యువల్ హౌస్ 33L. (167 Sq.Y.) గేటెడ్ కమ్యూనిటీ ఉడా లేఅవుట్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్స్ కలదు. ✆ 96403 00089.

PLOT FOR SALE

Commercial Space available with VUDA LP No. 81/2007 attached to well Developed Gated Residential Layout Facing 6 Lines NH-5 on Pendurthi to Sabbavaram Road. 7331167845.

110 Sq/Yards Land for Sale in Gajuwaka Sramika Nagar @ 25,000/- per Sq.Yard. Call: 8978005216 (Vamsi)

Plots in well Developed Gated Community Layouts with all amenities near Pendurthi & Sabbavaram. ✆ 79934 79759.

విజయనగరం గంటస్థంభంకు 3 కి॥మీ॥ సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి: 09666622012.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

సంతపేట జం॥ (L. కోట) 1 కి॥మీ॥ దూరంలో RDO కన్వర్షన్‌తో రోడ్డుకి ఆనుకొని 200 గ॥ E/F బిట్లు అమ్మకానికి కలవు. గజం: 1500/- నో బార్గేనింగ్ సంప్ర॥ 7386655148.

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడాప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్స్ సంప్ర॥ ✆ 7036322810.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

వెంటనే గృహ నిర్మాణానికి అనువైన ఉడా Plots NH-43 ఫేసింగ్ 5th బెటాలియన్ దగ్గర (చింతవలస విజయనగరం) చ॥గ॥ 13000/- 14,000/- స్పాట్ రిజి. ✆ 99480 62748.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్చుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

విశాఖపరిధిలో విలేజ్‌ని ఆనుకొని కన్వర్షన్ ప్లాట్స్ చ॥గ॥ 1100/-కే. రి.జి.తో ఊరిని ఆనుకొని చ॥గ॥ 1900/- కే DTCP ప్లాట్స్ చ॥గ॥ 1600/-కే ✆ 90593 34789.

VZM కలెక్టర్ ఆఫీస్ నుండి కేవలం 4 KM దూరంలో VUDA, పంచాయితీ Plots Rs. 1600/-లకు అమ్మకం కలదు. ఎక్కడయినా Plots, Lands కొనబడును. 7396622711.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం : 9652305133.

తగరపువలస NH-43 హైవేరోడ్డు లెండి కాలేజ్ దగ్గరలో LP No: 18/2016 ఉడా అప్రూవల్ లేఅవుట్ ప్లాట్లు అమ్మకం. చ॥గ॥ 8,500/- ✆ 8328487860, 7386035164.

వసుంధర ఎస్టేట్ VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ ✆ 9494518797.

COMMERCIAL SPACE FOR SALE

Fully Furnished Plug & Play Office for sale (G/F 2300 Sft) 190 Sq.Yds Undivided Share with 1 Lakh Rent MVP Sec-4. ✆ 9000657889.

LEASE

Lease 16200 SFt for Warehouses Packaging Unit/ C & F Logistics Companies Processing Centers Autonagar, Gajuwaka. Cell: 91339 44583.

REPAIRS

శ్రీసోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ మీ ఇంటి వద్దనే TV, LCD, LED మైక్రోఓవెన్, వాషింగ్‌మిషన్ A/C, ఫ్రిజ్, 1 Yr వారంటీతో రిపేరు చేయబడును. ✆ 9640857599.

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

TO-LET

2BHK Ground Flr Ind House for Rent at Sivaji Park Road with Bore Well & GVMC Water and Car Parking contact: 2538032/ 7661075880.

3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్ ప్రతీఫ్లోర్ 1900 Sft. మొత్తం 3 ఫ్లోర్స్ 5700 Sft. (Opp.) RTC కాంప్లెక్స్, సెంట్రల్ గేట్, అనకాపల్లి. 9246677365, 8500058224.

JOBS

Medical Transcription Medlines provides Training cum immediate Job Placement for a reputed MTSO. ✆ 8106224343, 0891-6646606.

Job Opportunity: for NRI's/ Bank & Business Professionals/ Govt or Pvt Retd & VRS/ Housewives. F/P time. Age: 35 Yrs+ ✆ 9866150630.

Wanted Lady Caretaker for 2nd to 9th (Monday to Friday) Timings 4.30 PM to 5.45 PM Qlf: Degree/ Studying Degree. Cont: MSM School, P.R.Gardens behind Govt. Polytechnics, VSP-7. Ph: 0891-2797783, 2711649.

Wanted Accountant with Comp. knowledge Q: Inter/ any Degree. Age: 20 to 35 yrs. (Male) Nr. Reddy Hospital, Ramatalkies ✆ 8142147666.

Require Office Assistant (Female) with SAP knowledge to work in a Medical Office Near Z.P. Junction ✆ 9393129818.

South India's largest & fastest growing realestate group requires... (1) Mktg Heads - 2. (2) GM-5. (3) Telecallers - 2. Fixed Salary & Attractive Incentives asper company norms. ✆ 8885515355, 9603367614.

Wanted Courier Boys 10th/ Inter Pass/ Fail Sonta Bike to Sal: 6500/-+ Petrol DTDC Couriers, Autonagar, GWK ✆ 9490744434.

SBI Group Company Required Female Telecallers Qul: 10th & above on Salary based. Contact: 9553349790, 7330933136.

Physics, Telugu, English Teachers for VI-X Little Garden EM School Town Kotha Road Contact: 9848697336, 9676363657.

Wanted Teachers 1 to 5th All Sub Higher Science Hindi Comp., PET Parttime Play School Incharge and Teacher / 8328581752.

Wanted: Accountant, Chemist & Driver for Accountant & Driver require 5 yrs exp. Cont: 9440190908, 9985066051.

Wanted Telecallers Female. Sales Executives Male, Work in Airtel Communications, Gajuwaka. 9908687460, 9908689587.

Wanted Office Assistants (F) 2 yrs. Exp. English must with Computer knowledge. Age 20-35 Sal: 8-12K, Neo Weigh Tech Pvt. Ltd., B.S. Layout, Ph: 6520110, 2537541, 9290000119, Walk in upto 31 August.

A Well Reputed Professionalised org., Urgently required for its Branches. *Office Incharges: M/F, 30+, Minimum 2 yrs. exp. in any Dept./Banks/ Insurance Sector. Salary+ Perks+ Allowances Negotiable in Interviews on 24, 26 & 27th Aug-17. Ph: 7893784569.

***Marketing Exe:** Qlf: B.Sc * Sr. Engineer-Detailing Engineering: Exp. in Preparation of Mech. Equipment Drawing & ISO Metric Pipeline Drawing Techno Aqua Tech P. Ltd. VSP Ph: 0891-2565339/ 2509291.

18 సం॥రాల నుండి 40 సం॥రాలు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు PMKVY ప్రోగ్రాం ద్వారా హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో వైజాగ్ నందు ఉచిత శిక్షణ. ఆపై ఉద్యోగం కల్పించబడును. సం॥ 9505056509, 7995057636.

ఫైనాన్స్‌రంగంలో అనుభవం గల కేషియర్స్ (Male), Seezers మరియు యార్డులో పనిచేయుటకు ఫ్యామిలీతో కూడిన వాచ్‌మెన్ కావలెను. ✆ 90004 62271, 91009 27436, 7680880513.

ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్‌లో పనిచేయుటకు Female టెలికాలర్స్ (తెలుగు) కావలెను. అర్హత: 10th / Inter / డిగ్రీ Exp./Freshers కూడా. ✆ 9000098646, 9505350645.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

BS now in Team Building M/F Spot Recruitment as managers and PA to BS. Types bhaskara sharma in youtube. Contact. Cell: 9666684295.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, టెలికాలర్స్ కలెక్షన్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్ కావలెను. ✆ 9505855554, 8142055554.

HYD 5 Star Hotels లో ఫిలింస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30, రూం + మీల్స్ ఫ్రీ. జీ:12000 - 14500 ✆ 7036016128.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన Postal, LIC, గవర్నమెంట్ రిటైర్డ్ పర్సన్స్, డిగ్రీ చేసిన గృహిణులు కావలెను. ఆకర్షణీయమైన జీతం / కమీషన్ ఇవ్వబడును. 8096189189, 9704953177.

సెక్యూరిటిగార్డ్సు ఆటోనగర్‌లో పనిచేయుటకు కావలెను. జీతం: గార్డుకి 11,000 & హెడ్ గార్డుకి 13,000. 12 గంటలు డ్యూటీ. 8639393254, 9866602848.

డాక్‌యార్డ్, పోర్టు కాంట్రాక్టర్ల వద్ద పనిచేయుటకు డిప్లమో, బి.టెక్, ITI (ఆల్‌బ్రాంచ్) ఫైర్ & సేఫ్టీ, సూపర్‌వైజర్స్, స్టోర్సు, వేర్‌హౌస్, కంప్యూటర్ ఆపరే॥, సెక్యూరిటీ, హెల్పర్స్. జీ: 10K - 35K. ✆ 7032226195, 8885494368.

గాజువాక ప్రముఖ కంపెనీలో 250 మంది డెలివరిబాయ్స్ కావలెను. బైక్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. జీతం: 10 వేలు to 12 వేలు. ఇంటర్వ్యూ: 24-08-17. ✆ 9133777731.

మధురవాడ, కొమ్మాది జంక్షన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు బోయ్స్ కావలెను. Contact: 9676567999.

MARKETING / SALES

Req Medical Representatives on Franchisee basis at VSKP, Vijayanagaram. Id: drarkgiocon@gmail.com

Giocon Pharma Ltd Requires ASM For Visakhapatnam. Contact id: drarkgiocon@gmail.com

SECURITY GUARDS

Wanted Security Guards Xth Pass Good Salary ESI EPF Gajuwaka Contact: OPDSS (P) Ltd. ✆ 98853 25735.

అర్జెంటుగా సెక్యూరిటిగార్డ్స్ కావలెను. గ్లోబ్ డిటెక్టివ్ ఏజెన్సీ. Contact: 7799018456, 9848980993.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను విశాఖపట్నంలో 104 ఏరియా, RTC కాంప్లెక్స్ ప్రాంతాలలో పనిచేయుటకు కావలెను. సంప్ర॥ ✆ 9866100057, 9849730625.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

కార్తీకమాసం 4 జ్యోతిర్లింగాల యాత్ర * 6/11 నుండి * బైద్యనాధ్ * గయ *కాశీ * ప్రయాగ *అయోధ్య *నైమిశారణ్యం * ఉజ్జయిని * ఓంకార్ * భువనేశ్వరి ట్రావెల్స్. ✆ 98496 56525/ 81215 56525.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రూ. 2.91 కోట్లు నొక్కేశారు!

(మొదటి పేజీ తరువాయి) బేగం సహా 24 మంది పరారీలో ఉన్నారు. గాజువాక పోలీసు స్టేషన్లో సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు, దువ్వాడ సీఐ సాయి వెల్లడించిన వివరాలు...

'బలహీనవర్గాలవారి కోసం జీవీఎంసీ మదీనాబాగ్‌లో 2,048 ఇళ్లతో జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయాన్ని 2006-2011 మధ్యలో నిర్మించింది. 1248 మంది అర్హులకు ఇళ్లను కేటాయించి మిగిలినవి ఖాళీగా ఉంచేసింది. 2014 అక్టోబరులో హుద్‌హుద్ తుపాను సమయంలో అధికారులు.. స్థానికులకు ఆ ఇళ్లల్లో తాత్కాలిక ఆవాసం కల్పించారు. ఇదే అదనుగా యూసీడీ సిబ్బంది, రాజకీయపక్షాల కార్యకర్తలు రంగంలోకి దిగారు. ఆ ఇళ్లల్లో తాత్కాలిక ఆవాసం పొందినవారి దగ్గరకెళ్లి.. ఖాళీ చేయొద్దని, మీకే కేటాయిస్తామంటూ బేరసారాలు సాగించారు. నకిలీ ధ్రువపత్రాలు, అలాట్‌మెంటు కాపీలు సృష్టించి ఒక్కొక్కరి నుంచి రూ. 1 లక్ష మొదలు రూ. 1.50 లక్షల వరకూ గుంజేశారు. ఇలా 363 మంది నుంచి వసూలు చేశారు. ఈ వ్యవహారంలో ఏపీడీ మోహనరావు, సూర్యప్రకాశ్, సుహాసిని, బేగం, వీరభద్రం కీలక పాత్ర పోషించారు. ఒక ఇంట్లో ఉన్న బినామీ కుటుంబాన్ని ఖాళీ చేయాలని అసలైన లబ్ధిదారు అడిగినపుడు వివాదం రేగింది. దీంతో బాధితుడు జీవీఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. మూడు బృందాలుగా విచారణ చేపట్టాక వ్యవహారం వెలుగు చూసింది. గత నెల 19న జీవీఎంసీ యూసీడీ పీడీ శ్రీనివాస్ దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో విశ్రాంత ఏపీడీ ఉమామహేశ్వరి నకిలీ అలాట్‌మెంటు పత్రాలతో మోసానికి పాల్పడ్డారు. ఈమెతో పాటు దొడ్డిదారిన కరెంటు మీటర్లు ఇచ్చిన పెదగంట్యాడ విద్యుత్తు సిబ్బందిపైనా చర్యలు తప్పవు. 13 మందిని అరెస్టు చేసి రిమాండుకు తరలించాం. దువ్వాడ సీఐ సాయి ఆధ్వర్యంలో ఎస్ఐ జోగారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.'

అరెస్టైన వారిలో కె.మోహన్‌రావు(యూసీడీ ఏపీడీ), సూర్యప్రకాశ్‌రావు(పొరుగుసేవల ఉద్యోగి), దళారులు... వీరభద్రం, వి.మహేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, సువర్ణ రెడ్డి అప్పారావు, పిట్టా కొండ బాబు, జి.గౌరినాయుడు, ఎం.అంబేడ్కర్, సూరంగి సత్యనారాయణ, భగత్, ఎం.అమ్మోరు, వెంపాడ వెంకట్రావు.

పెద్ద తలకాయలను వదిలేశారా?

కోట్లకు పడగలెత్తిన యూసీడీ అధికారులు

నామమాత్రపు చర్యలు సరిపెడుతున్న జీవీఎంసీ

న్యూస్‌టుడే - కార్పొరేషన్

మహా విశాఖ నగరపాలక సంస్థ యూసీడీలో పని చేసిన కొంతమంది అధికారులు కోట్లకు పడగలెత్తారు. అక్రమాలకు పాల్పడినవారిలో కొంతమంది ఉద్యోగ విరమణ చేయగా.. ఇంకొందరు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగి, ఇటీవలే ఉద్యోగ విరమణ చేసినా.. మళ్లీ పొరుగు సేవ ద్వారా అదే విభాగంలో పని చేస్తున్నవారున్నారు. మదినాబాగ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలకు పాల్పడిన వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారు. కీలక అధికారులు మాత్రం తేలిగ్గా తప్పించుకున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రస్తుతం కేసుల్లో ఇరుక్కున్న సిబ్బందికి.. ఇళ్లను కేటాయించే స్థాయి లేదు. ఉన్నతాధికారుల అనుమతితోనే వారు అక్రమాలకు పాల్పడిన విషయం తెలిసినా, వారిపై విచారణ జరగడం లేదు.

అందరూ దొంగలే...!

యూసీడీ విభాగంలో పనిచేసిన కొంతమంది సహాయ పథక సంచాలకుని (ఏపీడీ) స్థాయి అధికారులపై అవినీతి ఆరోపణలున్నాయి. వారికి నచ్చినవారికి, డబ్బులిచ్చినవారికి ఇళ్లను కట్టబెట్టేశారు. ఎక్కడా బయటపడకుండా తెలివిగా వ్యవహారం నడిపించారు. జీవీఎంసీ 12,432 ఇళ్లను నిర్మించగా, ఇంకా రెండు వేల ఇళ్లకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. కేటాయించిన పదివేల ఇళ్లలో ఐదువేలకుపైగా యూసీడీ అధికారులు, సిబ్బంది అమ్ముకున్నారన్న ఆరోపణలున్నాయి. యూసీడీలో పనిచేస్తున్న సిబ్బందికి, ఓ మహిళా అధికారి కుటుంబం నిర్వహిస్తున్న కళాశాలలోని సిబ్బందికి ఇళ్లను కేటాయించేశారు. 1, 2, 4 జోన్ల పరిధిలోని ఇళ్ల కేటాయింపులో ఏపీడీలు భారీగా దండుకున్నారన్న విమర్శలున్నాయి.

ఆ అధికారి తీరేవేరు...!

నెహ్రూ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించిన నాటి నుంచి రెండు నెలల క్రితం వరకు పని చేసిన ఓ అధికారి.. మొదట్లో కార్పొరేటర్లు చెప్పినవారికి, ఆ తరువాత వివిధ రాజకీయ పక్షాల ప్రజాప్రతినిధులు సూచించినవారికి ఇళ్లను కేటాయించడంలో కీలకంగా వ్యవహరించారు. అదే సమయంలో తనకు చెందినవారికి, డబ్బులిచ్చినవారికి కూడా మంజూరు చేశారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల ఆరిలోవకు చెందిన మహిళ సదరు అధికారికి డబ్బులిచ్చినట్లు మూడో పట్టణ, పెందుర్తి పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసు విచారణ అయింది. అయినా ఆయనపై చర్యల్లేవు. పైగా పొరుగు సేవ ద్వారా ఉద్యోగంలో చేర్చుకున్నారు.

గతంలో నెహ్రూ ఇళ్ల కేటాయింపుపై మంత్రి గంటా శ్రీనివాసరావు విచారణ జరిపించారు. నేటికీ ఆ వివరాలు బహిర్గతం కాలేదు. నివేదిక బయటపడితే బాధ్యుల బండారం బయటపడే అవకాశాలున్నాయి.



ప్రదర్శనను తిలకిస్తున్న వర్ధమాన నటి ఐశ్వర్య తదితరులు

ఆకట్టుకుంటున్న సిల్క్ ఇండియా ఎక్స్‌పో

ఎం.వి.పి.కాలనీ, పెదవాల్తేరు, న్యూస్‌టుడే : హస్త శిల్పి ఆర్టిషన్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని కిర్లంపూడి లేఅవుట్‌లోని వై.ఎం.సి.ఎ. సింఫనీ హాలులో ఏర్పాటు చేసిన సిల్క్ ఇండియా ఎక్స్‌పో-2017 వస్త్ర ప్రదర్శన ఆకట్టుకుంటోంది. బుధవారం ఉదయం ఈ ప్రదర్శనను వర్ధమాన నటి ఐశ్వర్య అడ్డాల, డాక్టర్ పోలిశెట్టి సునీతలు ప్రారంభించారు. నిర్వాహకులు మంజునాథ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈనెల 28 వరకు ఉదయం 9 నుంచి 10 గంటల వరకు కొనసాగుతుందని, నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆహ్లాదం.. ఆనందం.. ఆదాయం!

(మొదటి పేజీ తరువాయి) మండలంలోని లంబసింగిలో ఇకో ఫ్రెండ్లీ రిసార్ట్స్ నిర్మాణానికి కేరళ నుంచి ఆర్కిటెక్ట్‌ను రప్పిస్తున్నాం. ఇక్కడ రెస్టారెంటు, వ్యూ పాయింట్, ఇతర మౌలిక వసతులు నిర్మించాలి. ఉన్నతాధికారుల ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. పాడేరు మండలం డల్లాపల్లిలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్, బేఫుల్స్, సిరియాక్ నిర్మిస్తాం. మంగమూరిపేట బీచ్‌లో బోటింగ్, పార్కింగ్, రిసార్ట్స్ తదితర సౌకర్యాలు కల్పించాలి.

ప్రశ్న: పర్యాటకాభివృద్ధికి వుడా సహకారంతో చేపడుతున్న చర్యలేమిటి..?

జ: వుడా ఇప్పటికే పలు ప్రాజెక్టులు, భారీ ఉద్యానవనాలు నిర్మించింది. హెలీటూరిజం, కైలాసగిరిపై స్కై టవర్, బీచ్ రోడ్డులో టీయూ-142 యుద్ధవిమాన ప్రదర్శనశాల తదితర ప్రాజెక్టులపై దృష్టి సారించాం.

ప్రశ్న: విశాఖను సందర్శించే దేశ, విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నా.. మౌలిక వసతుల కల్పనలో వెనుకబాటు కనిపిస్తోంది. ఈ సమస్య అధిగమించే చర్యలు తీసుకుంటున్నారా..?

జ: జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ఏటా 1.78 కోట్లమంది దేశీయ, 78 వేలకుమందికిపైగా విదేశీ పర్యాటకులు సందర్శిస్తున్నారు. వారికి అసౌకర్యం కలగకుండా కలెక్టర్‌తోపాటు అన్నిశాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. టెక్ జీవన్ హోటల్ నిర్మాణ దశలో ఉంది.. మర్రిపాలెంలోని కేవీఎస్ఆర్ డెవలపర్స్ అక్టోబర్ 17న ప్రారంభమవుతుంది. ఎస్టీబీఎల్ డ్రైవ్ థియేటర్ నడుస్తోంది. మంగమూరిపేట, రుషికొండలలో వాటర్ స్పోర్ట్స్.. నర్సీపట్నంలో జీవీఎస్ బంగార్రాజు రిసార్ట్స్ మంజూరయ్యాయి. విశాఖలో హోప్ ఆన్ హోప్ ఆఫీసు హబ్ ప్రతిపాదనలున్నాయి.

ప్రశ్న: ఉత్తరాంధ్రలో బౌద్ధ ఆరామాల అభివృద్ధిలో భాగంగా బౌద్ధ క్షేత్ర వలయం ప్రాజెక్టు ప్రతిపాదన ఎంతవరకు వచ్చింది..?

జ: అమరావతితోపాటు రాష్ట్రంలోని ఐదు బౌద్ధారామాలను కలుపుతూ బుద్ధిస్ట్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటుకు స్వదేశ్ దర్శన్ పథకం కింద రూ. 60 కోట్లు కేటాయించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. శాలిహుండంలో రూ. 3.50 కోట్లు, తొట్లకొండ, బావికొండకు రూ. 37 కోట్లు, బొజ్జన్నకొండ అభివృద్ధికి రూ. 8 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. ప్రాధాన్యక్రమంలో ఈ పనులు ప్రారంభమవుతాయి. బౌద్ధారామాల పరిరక్షణతోపాటు ఆయా ప్రాంతాల్లో ఇంటర్ బౌద్ధ ఆరామాల చిత్రాలు, సమాచారంతో కూడిన ప్రిటేషన్ సెంటర్, బుద్ధిస్ట్ కల్చరల్, రీసెర్చ్ సెంటర్లు, అంతర్జాతీయ స్థాయి మెడిటేషన్ సెంటర్లు ఏర్పాటు ప్రతిపాదనలున్నాయి.

ప్రశ్న: భీమిలి తీరాన్ని ప్రత్యేక పర్యాటక జోన్‌గా మార్చాలన్న ప్రతిపాదన ఎంతవరకు వచ్చింది..?

జ: ముత్యాలమ్మపాలెం, అప్పికొండ, అన్నవరం, మూతకుద్దు తదితర ప్రాంతాలను పరిశీలించాం. అంతర్జాతీయ స్థాయి సంస్థలతో పర్యాటకులను ఆకర్షించే రీతిలో వసతులు ఏర్పాటు చేయాలన్నది పర్యాటకశాఖ ఉద్దేశం. భీమిలి మండలంలో 500 ఎకరాల్లో పర్యాటకులను ఆకర్షించే రీతిలో స్పెషల్ టూరిజం జోన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన డీపీఆర్ స్థాయిలో ఉంది. ఐఎన్ఎస్ విరాట్ ఏర్పాటు ప్రతిపాదనా ఈ స్థాయిలోనే ఉంది.

ప్రశ్న: ముఖ్యమంత్రి ప్రకటించిన అరకు ట్రైబల్ సర్క్యూట్ ప్రతిపాదన ఏ స్థాయిలో ఉంది..?

జ: ఎస్.కోట నుంచి అరకు, పాడేరులను కలుపుతూ రూ. 110 కోట్లతో అరకు ట్రైబల్ సర్క్యూట్ ఏర్పాటు చేయాలన్నది ఆలోచన. తాటిపూడిలో వాటర్ స్పోర్ట్స్, తైడా, అనంతగిరిల్లోని రిసార్ట్స్, బొర్రా గుహలు, అరకులోయ, చాపరాయి, మత్స్యగుండం ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తారు. పాత బల్లుగుడ ప్రాంతంలో ప్రకృతి వైద్యశాల ఏర్పాటు ప్రతిపాదన ఉంది. దీనికి సంబంధించి ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కన్సల్టెన్సీ ప్రాథమిక సర్వే పూర్తయింది.


దుస్తుల తయారీలో శిక్షణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దుస్తుల తయారీలో నగరంలోని బి.వి.కె.కళాశాల్లో ఏడాది కాలపరిమితితో కూడిన శిక్షణను దీనదయాళ్ ఉపాధ్యాయ కేంద్రం, యూజీసీ సంయుక్త ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కందర్ప విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ అర్హత ఉన్న యువతీ, యువకులు కోర్సులో చేరేందుకు అర్హులని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన వారికి డిప్లొమా అర్హతతో కూడిన సర్టిఫికేట్ లభిస్తుందన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం ద్వారకానగర్‌లోని బి.వి.కె. కళాశాలలోని ఈ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. దరఖాస్తులు ఈ కేంద్రంలో సమర్పించాలన్నారు. కోర్సు పూర్తిచేసిన వారికి దుస్తుల తయారీ పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించే వీలుందన్నారు. లేని పక్షంలో స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చునని, దీని కోసం బ్యాంకులు సైతం రుణాలు ఇస్తాయన్నారు.



భారీ వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి) అప్రమత్తం చేశారు. గురు, శుక్రవారాల్లో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని తుపాను కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. మండల స్థాయి యంత్రాంగంతో పాటు ఆయా మండలాల ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించామని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులంతా మండల కేంద్రాల్లోనే ఉండాలని, ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు, సముద్ర తీర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సముద్రంలో చేపలవేటకు వెళ్లే మత్స్యకారులకు తగు సూచనలు చేయాలన్నారు. మండల కార్యాలయాల్లో కంట్రోలు రూంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోలు రూంలో ప్రత్యేకంగా ఫోన్లు ఏర్పాటు చేశామన్నారు.



పర్యావరణ హితం వినాయక వ్రతం

గణపతి పూజకు వాడే ఒక్కో పత్రికి ఒక్కో విశిష్టత

పంచభూతాల మధ్య పుట్టి పెరిగిన సకల జీవకోటికి ప్రకృతి జీవనాధారం. సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందుతున్నా... పర్యావరణం, ప్రకృతి ప్రాధాన్యం నానాటికీ పెరుగుతోంది తప్ప... వాటిని మరిచి మనుగడ సాగించలేని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే మన పూర్వీకులు దైవారాధనకు... ప్రకృతికి ముడిపెట్టి...ప్రకృతి లేనిదే మనం లేమనే విషయాన్ని చెప్పకనే చెప్పారు. కొన్ని సందర్భాల్లో మొక్కలు, చెట్లు పూజలందుకోవడం మనం గమనిస్తూనే ఉంటాం. అంతగా భారతీయుల జీవితాల్లో పర్యావరణం మమేకమైపోయింది.

ప్రతి పత్రిలోనూ ఔషధ గుణాలు

న్యూస్‌టుడే, పెందుర్తి

ప్రకృతిని ప్రేమిస్తూ.. పర్యావరణాన్ని కాపాడుతూ.. సర్వజీవుల మనుగడ కోసం జీవ వైవిధ్యాన్ని కాపాడాలని సూచిస్తోంది వినాయక చవితి పర్వదినం. గజాననుని ముఖం నుంచి ఆయన ఊరేగే ఎలుక వాహనం వరకు ప్రతి విషయంలో ప్రకృతికి, ప్రాణికి మధ్య ఉండాల్సిన సామరస్యాన్ని తెలియజేస్తుంది. ముఖ్యంగా గణేశుని ఆరాధనలో పత్రపూజ ఎంతో విశిష్టమైనది. ప్రకృతిలో భాగమైన మొక్కలు, చెట్ల నుంచి వచ్చిన పత్రాలతో పూజ చేయడం ద్వారా వాటి ఔన్నత్యాన్ని మనిషికి చెబుతుంది ఈ పత్రపూజ. వినాయక ఆరాధనలో ఉపయోగించే 21 రకాల పత్రాలు మనిషి ఆరోగ్యంపై ఎంతగానో ప్రభావం చూపిస్తాయని అంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ ఎ.సూర్యనారాయణ పట్నాయక్ . కాలానుగుణంగా వచ్చే వివిధ రుగ్మతలకు ఆయా మొక్కల నుంచి లభ్యమయ్యే వివిధ భాగాలు ఔషధాలుగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు.



సుముఖాయనమః...



సుముఖాయనమః **మాచీ పత్రం** సమర్పయామి.. అంటూ గణేశుడిని మాచిపత్రంతో ఏకవింశతి పత్రపూజకు శ్రీకారం చుడతారు. మాచిపత్రాన్ని తెలుగులో 'దవనం' అంటారు. ఇది సుగంధ భరితమైన మొక్క. మనోల్లాసాన్ని కలిగిస్తుంది.

ఔషధ గుణాలు...: దవనానికి వేడిచేసే గుణం ఉంటుంది. జీర్ణశక్తి, ఆకలి పుట్టించడం, మనోవైకల్యం తగ్గించడం వంటి సమస్యలకు ఔషధంగా పనిచేస్తుంది. చర్మ సంబంధిత వ్యాధులు, నరాలు, ఉదర సంబంధిత సమస్యలకు సైతం దవనం దివ్యౌషధం. ఈ పత్రిని మార్కెట్‌లో పూలవ్యాపారులు విక్రయిస్తుంటారు.

ఏకదంతాయ నమః....



ఏకదంతాయ నమః **చూతపత్రం** సమర్పయామి... అని విఘ్ననాయకుడిని ఆరాధిస్తారు. చూత పత్రాన్ని తెలుగులో 'మామిడి' అంటారు. తెలుగింట్లో మామిడాకు కట్టనిదే ఏ శుభకార్యం ప్రారంభించరని తెలిసిందే..

ఔషధ గుణాలు...: మామిడి చుట్టు కాండం, ఆకు, టెంక, గుజ్జు అన్నీ ఔషధాలుగా పనిచేస్తాయి. మామిడి చెట్టు నుంచి వచ్చే జిగురును కాళ్ల పగుళ్లకు రాస్తారు. డయేరియా నివారణకు మామిడి చిగుళ్లు ఉపయోగిస్తారు. పైత్య వికారం, తలతిరగడం వంటి సమస్యలను ఉపయోగపడుతుంది.

భిన్నదంతాయ నమః...



భిన్నదంతాయ నమః **విష్ణుక్రాంత పత్రం** సమర్పయామి. .. అని షణ్ముఖ సోదరుడిని కొలుస్తారు. విష్ణుక్రాంతను తెలుగులో 'విష్ణుకాంత' అంటారు. ఈ మొక్క కూడా మన పరిసరాల్లో లభ్యమయ్యేదే.

ఔషధ గుణాలు...: విష్ణుక్రాంత జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది. నరాల బలహీనతను తగ్గించడంతో పాటు యాంటీబయాటిక్‌గా ఉపయోగపడుతుంది. ఈ మొక్క ఆకులను సెగ గెడ్డలపై వేస్తే ఉపశమనం కలుగుతుంది.

వటవే నమః...



వటవే నమః **దాడిమీ పత్రం** సమర్పయామి... అని గణాధిపతికి పూజలు చేస్తారు. దాడిమి అంటే తెలుగులో 'దానిమ్మ' అని అర్థం. దానిమ్మ చెట్లు మనకు అందుబాటులోనే ఉంటాయి. దానిమ్మ పండ్ల రుచి ఎలాంటిదో అందరికీ తెలిసిందే.

ఔషధ గుణాలు...: దానిమ్మ ఎన్నో ఔషధ గుణాలను కలిగివుంది. రక్తహీనతకు దివ్యౌషధం. రక్తవృద్ధికి, పైల్స్ వ్యాధిలో ఉపయోగిస్తారు. ముక్కు నుంచి రక్తం కారితే దానిమ్మ రసం తాగితే మంచిది. విరేచనాల కట్టడికి కూడా ఉపయోగపడుతుంది.


సూర్పకర్ణాయ నమః...



సూర్పకర్ణాయ నమః **జాజి పత్రం** సమర్పయామి... అంటూ వక్రతుండినికి వినతులు సమర్పిస్తారు. జాజి పూలు అందరికీ తెలిసినవే.

ఔషధ గుణాలు...: జాజి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. చర్మ, నోటి సంబంధిత, అజీర్తి వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది. మూత్రంలో మంటను తగ్గిస్తుంది.


సర్వేశ్వరాయ నమః....



సర్వేశ్వరాయ నమః **దేవదారుపత్రం** సమర్పయామి... అని ఈశ్వర తనయుడిని వేడుకుంటారు. దేవదారు చెట్లు మన ప్రాంతంలో అందుబాటులో లేవు. అరుదుగా కనిపించే జాతి చెట్లు ఇవి.

ఔషధ గుణాలు...: దేవదారు యాంటీబయాటిక్‌గా ఉపయోగపడుతుంది. క్రిమి సంహారిణిగా, జ్వరాలు, విరేచనాలు తగ్గించేందుకు ఔషధంగా వాడుతారు. చర్మవ్యాధులు, గాయాలను కూడా తగ్గిస్తుంది.

కపిలాయ నమః...



కపిలాయ నమః **అర్క పత్రం** పూజయామి... అంటూ వినాయకుడికి పూజలు చేయడం ఆనవాయితీ. అర్క పత్రాన్ని తెలుగులో 'జిల్లేడు' అంటారు. జిల్లేడు మొక్కలు మనకు అన్ని చోట్లా దర్శనమిస్తాయి. అయితే తెల్ల జిల్లేడును పూజకు వినియోగిస్తారు.

ఔషధ గుణాలు...: తెల్ల జిల్లేడును వాత వ్యాధులకు మందుగా వాడతారు. తేలు కాటుకు విరుగుడు. చర్మ సంబంధిత వ్యాధులు, కుష్ఠు, కీళ్ల నొప్పులతో పాటు 64రకాల ఔషధాల్లో దీన్ని వినియోగిస్తారు.

గణాధిపాయ నమః....



గణాధిపాయ నమః... **బృహతీ పత్రం** సమర్పయామి... అని గణనాథుడిని బృహతీ పత్రంతో పూజిస్తారు. తెలుగులో 'వాకుడాకు' అంటారు. ఈ మొక్క మన పరిసరాల్లోనే పెరుగుతుంది.

ఔషధ గుణాలు...: వాకుడాకు ఆస్తమా, దగ్గు వంటి సమస్యలను దూరం చేస్తుంది. మలబద్ధకం సమస్యను పరిష్కరిస్తుంది.

హరసూనవే నమః....



హరసూనవే నమః... **దత్తూర పత్రం** సమర్పయామి అని హరసుతుడిని సేవిస్తారు. దత్తూర పత్రాన్ని తెలుగులో 'ఉమ్మెత్త' అంటారు. ఉమ్మెత్త మొక్కలు రహదారి పక్కన, తుప్పలు పెరిగే చోట మనకు కనిపిస్తుంది.

ఔషధ గుణాలు..: ఉమ్మెత్త మొక్క కీళ్ల నొప్పుల నివారణకు ఉపయోగపడుతుంది. ఉదర, చర్మ సంబంధిత వ్యాధుల్లో ఔషధంగా వినియోగిస్తారు. ఉబ్బసం, కోరింత దగ్గు, జుత్తు రాలడం, వంటి వ్యాధుల్లో మందుగా ఉపయోగపడుతుంది.

వికటాయ నమః...



వికటాయ నమః **కరవీరపత్రం** సమర్పయామి... అని అయ్యప్ప సోదరుడిని స్మరించుకుంటాం. కరవీర పత్రాన్ని తెలుగులో 'గన్నేరు' అంటారు. గన్నేరు చెట్లు మన పరిసరాల్లో గమనించవచ్చు. విష గుణం కలిగి ఉంటుంది.

ఔషధ గుణాలు...: గన్నేరు చెట్టులోని పలు భాగాలు ఔషధాలుగా పనిచేస్తాయి. తెల్ల వెంట్రుకలను నల్లగా చేయడంలో ఉపయోగపడుతుంది. పుండ్లు, గడ్డలు, గాయాలను మానుస్తుంది. జుత్తు రాలడం, పేల సమస్య నుంచి కాపాడుతుంది.


ఫాలచంద్రాయ నమః...



ఫాలచంద్రాయ నమః **మరువక పత్రం** పూజయామి... అని సురగణాధిపతిని మనసారా నమస్కరించుకుంటారు. మరువక పత్రాన్ని తెలుగులో 'మరువం' అంటారు. సుగంధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పూల దండల్లో సువాసన కోసం ఎక్కువగా ఉపయోగిస్తారు.

ఔషధ గుణాలు...: మరువం కీళ్ల నొప్పులు, వాత వ్యాధులకు ఔషధంగా పనికొస్తుంది. కఫాన్ని హరిస్తుంది. గుండె సంబంధిత వ్యాధుల్లో కూడా ఉపయోగపడుతుంది.

లంబోదరాయ నమః..



లంబోదరాయ నమః... **బదరీ పత్రం** సమర్పయామి అంటూ లక్ష్మీగణపతిని మనసారా స్మరించుకుందాం. బదరీ పత్రాన్ని తెలుగులో 'రేగు' అంటారు. రేగు చెట్లు మన ప్రాంతంలో బాగా పెరుగుతాయి.

ఔషధ గుణాలు..: రేగు చెట్టు, పండ్లు ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. కిడ్నీలో రాళ్లు కరిగించేందుకు, గొంతు చుట్టూ ఏర్పడే టీబీ గ్లాండ్స్ (గాడమాల) తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. జీర్ణ సంబంధిత సమస్యలు, గాయాలు, దెబ్బలు, రక్తంలో మలినాలను తొలగించడం, గొంతు సంబంధిత సమస్యలకు ఔషధంగా పనిచేస్తుంది.

గౌరీపుత్రాయ నమః....



గౌరీపుత్రాయనమః... **బిల్వపత్రం** సమర్పయామి... అని ఉమాసుతుడిని అర్చిస్తారు. బిల్వపత్రాన్ని తెలుగులో 'మారేడు' అంటారు. శివుడికి ఎంతో ప్రీతిపాత్రంగా పేరొందిన పత్రమిది. నగరంలో పలు చోట్ల మారేడు చెట్లు అందుబాటులో ఉన్నాయి. మారేడు చెట్టు కాయలతో షరబత్ చేసే సంప్రదాయం కూడా ఉంది.

ఔషధ గుణాలు...: మారేడును చక్కెర వ్యాధిని నియంత్రించడంలో ఔషధంగా వినియోగిస్తారు. విరేచనాలు తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. నీటిని శుద్ధి చేస్తుంది. విషాన్ని హరించే గుణం కలిగి ఉంటుంది.

గజకర్ణాయ నమః...



గజకర్ణాయ నమః **తులసీ పత్రం** సమర్పయామి... అంటూ గజముఖుడిని కొలుస్తాం. తులసి చెట్టుకు హిందూ సంప్రదాయంలో ఉన్న విశిష్టత అందరికీ తెలిసినదే.

ఔషధ గుణాలు...: తులసిలోని ఔషధ గుణాల గురించి ఎంత చెప్పినా తక్కువే. రోగక్రిమి నాశని (యాంటీబయోటిక్)గా పనిచేస్తుంది. దగ్గు, జలుబుకు ఉపయోగకరం. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. వాత సంబంధిత వ్యాధులకు అద్భుతంగా పనిచేస్తుంది.

హేరంబాయ నమః...



హేరంబాయ నమః **సింధువార పత్రం** పూజయామి... అని మూషిక వాహనుడిని కొలుస్తారు. సింధువార పత్రాన్ని తెలుగులో 'వావిలి' అంటారు. వావిలి చెట్లు విశాఖ పరిధిలోని కొండ ప్రాంతాల్లో విరివిగా ఉంటాయి.

ఔషధ గుణాలు...: వావిలి సాధారణ ఔషధంగా అందరూ వినియోగిస్తారు. ముఖ్యంగా బాలింతల స్నానానికి ఈ ఆకులు దివ్యమైన ఔషధంగా పనిచేస్తాయి. ఒళ్లు నొప్పులు తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడతాయి. వాత సంబంధిత వ్యాధుల్లో, విషహారిణిగా ఉపయోగపడుతుంది.

సురసేవితాయ నమః...



సురసేవితాయ నమః... **అర్జున పత్రం** సమర్పయామి... అంటూ ఏకదంతుడిని ఆరాధిస్తారు. అర్జున పత్రాన్ని తెలుగులో 'తెల్లమద్ది' అంటారు. అటవీ ప్రాంతాల్లో ఈ చెట్టు కనిపిస్తుంది.

ఔషధ గుణాలు...: గుండె సంబంధిత వ్యాధుల్లో తెల్లమద్ది ఉపయోగిస్తారు. టీబీ వల్ల వచ్చే దగ్గును తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులు, వాత, పిత్త, కఫ సంబంధిత సమస్యలు, గాయాలకు మందుగా ఉపయోగించవచ్చు.

వినాయకాయ నమః...



వినాయకాయ నమః **అశ్వత్థ పత్రం** పూజయామి... అంటూ విఘ్నాధిపతికి అర్చనలు చేస్తారు. అశ్వత్థ పత్రాన్ని తెలుగులో 'రావి' అంటారు. రావి చెట్లు మన చుట్టూ ఉండే పరిసరాల్లో కనిపిస్తాయి.

ఔషధ గుణాలు.: రావి చెట్టు ఆకులు, చిగుళ్లు, బెరడు ఔషధాలుగా ఉపయోగపడతాయి. చర్మ రోగాలను నివారించడంతోపాటు జీర్ణశక్తిని వృద్ధి చేస్తుంది.

గజాననాయ నమః....



గజాననాయ నమః... **దుర్వార పత్రం** సమర్పయామి అని గణపతిని ఆరాధిస్తారు. దుర్వార పత్రాన్ని తెలుగులో 'గరిక' అంటారు. గరిక గడ్డి మన పరిసరాల్లో విరివిగా లభిస్తుంది. పంట పొలాలు, కొండ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

ఔషధ గుణాలు...: గరిక వాంతులు, విరేచనాలు తగ్గించడంలో ఉపయోగిస్తారు. ఇటీవల క్యాన్సర్ వ్యాధిపై పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు ఇది రక్తలేమిని తగ్గిస్తుందని కనుగొన్నారు. చర్మవ్యాధుల నియంత్రణ, రక్తస్రావం అరికట్టడానికి, రక్తలేమి వంటి వ్యాధుల్లో ఔషధంగా వాడుకోవచ్చు.

గుహాగ్రజాయ నమః..



గుహాగ్రజాయ నమః... **అపామార్గ పత్రం** సమర్పయామి అని ఏకదంతుడికి పూజలు చేస్తాం. అపామార్గ పత్రాన్ని తెలుగులో 'ఉత్తరేణి' అని పిలుస్తారు. ఉత్తరేణి మన పరిసరాల్లోని కొండవాలు ప్రాంతాలు, మైదానాల్లో గమనించవచ్చు.

ఔషధ గుణాలు...: ఉత్తరేణి... పిప్పి పళ్లు, దంత సంబంధిత సమస్యలను తగ్గించడంలో పనికొస్తుంది. ఉత్తరేణి గింజలను అన్నంలా వండుకుని తింటే వీర్య వృద్ధి జరుగుతుంది. ఉత్తరేణి ఆకు రసంతో తయారైన తైలం వల్ల కర్ణనాధ (చెవిలో ధ్వనులు) తగ్గుతుంది.



సురాగ్రజాయ నమః...



సురాగ్రజాయ నమః **గండకీ పత్రం** పూజయామి... అని దేవతలకు అధిపతిని ఆదుకోవాలని ఆరాధిస్తాం. గండకీ పత్రాన్ని తెలుగులో 'దేవకాంచనం' అంటారు. దేవకాంచనం అటవీ ప్రాంతాల్లో కనిపిస్తుంది.

ఔషధ గుణాలు...: దేవకాంచనం గుండె సంబంధిత వ్యాధుల్లో ఔషధంగా ఉపయోగిస్తారు. పైల్స్, చర్మ సంబంధిత సమస్యల నివారణకు కూడా వినియోగిస్తారు.

ఇభవక్త్రాయ నమః...



ఇభవక్త్రాయ నమః **శమీ పత్రం** పూజయామి... అని వినాయకుడిని పూజిస్తారు. శమి చెట్టును తెలుగులో 'జమ్మి' అంటారు. జమ్మి చెట్టు పూజార్హత కలిగిన వృక్షమని మనకు తెలుసు. శమి వృక్షం మన పురాణాల్లో సైతం పేరుగాంచింది.

ఔషధ గుణాలు...: జమ్మి శ్వాస సంబంధిత సమస్యలకు మందుగా ఉపయోగపడుతుంది. దీని బెరడును నీటిలో నూరి అవాంఛిత రోమాలపై రాస్తే క్రమంగా తగ్గుముఖం పడతాయి.

ప్రకృతి లేనిదే... జీవులు లేవు...

ప్రకృతికి... జీవరాశికి పరమాత్మ అవినాభావ సంబంధాన్ని ఏర్పరిచాడు. మనిషికైనా, మరే ప్రాణికోటికైనా అనారోగ్య సమస్యలనేవి సర్వ సాధారణం. సమస్య నివారణకు ప్రకృతిలోనే ఔషధాలను దేవుడు సృష్టించాడు. మనం పూజలు, వ్రతాల్లో వనమూలికలు, పత్రాలు, మొక్కలను ఉపయోగించడంలో పరమార్థం అదే. మన చుట్టూ ఉండే పనికి రాదనుకునే పిచ్చి మొక్కలు కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. కాకపోతే వాటిని గుర్తించి మనకు ఉపయోగపడేలా చేయడమే కష్టమైన పని. అందుకే ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించుకుంటే.. ప్రాణులన్నీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటాయి. **– డాక్టర్ ఎ.సూర్యనారాయణ పట్నాయక్, ఆయుర్వేద వైద్య నిపుణులు.**





మిషన్ బాల్‌పాయింటు పెన్నుకు జీవీఎంసీ శ్రీకారం

పాఠశాలల్లో ప్రత్యేక పెట్టెల ఏర్పాటు

నిత్యం మనం వాడే పదార్థాల్లోని వ్యర్థాల్లో కొన్ని పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ఇలాంటివాటిల్లో మొదటివి ప్లాస్టిక్ వస్తువులు. ఇవి అంత త్వరగా భూమిలో కలవవు.

మరి ఈ సమస్యకు పరిష్కారం..?

వాటి పునర్‌వినియోగం. వాటిని మళ్లీ అదే రూపంలోగాని, ఇతర రూపాల్లోగాని వినియోగంలోకి తీసుకొస్తే... కొంత మేలు ఉంటుంది. అలాంటి ప్రయత్నానికి జీవీఎంసీ శ్రీకారం చుట్టింది.

న్యూస్‌టుడే, సింధియా

విద్యార్థులు సహా అనేకమంది నిత్యం ఉపయోగించే వాటిల్లో ప్రధానమైనది ప్లాస్టిక్ బాల్‌పాయింట్ పెన్ను. వాటిల్లో ఇంకు అయిపోయిన తర్వాత బయట పడేస్తుంటాం. అవన్నీ ప్లాస్టిక్ వ్యర్థాలుగా మారుతున్నాయి. వాటిని మళ్లీ నేరుగా ప్లాస్టిక్ పెన్నులాగానే కాకుండా, ఇతర వస్తువుల రూపంలో తీసుకురావడానికి కేరళలోని కోజికోడ్‌లో వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అక్కడి తరహాలోనే రాష్ట్రంలో తొలిసారిగా నగరంలోని జీవీఎంసీ పాఠశాలల్లో పాత బాల్‌పాయింట్ పెన్నుల సేకరణకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాఠశాలల్లో అట్టపెట్టెలను రూపొందించి ప్రతీ బాక్సులో ఉంచాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. ఈ ఆదేశాలతో తొలిసారిగా 48వ వార్డు మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. దీనిపై నిత్యం విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.





ఇంకు అయిపోయిన ప్లాస్టిక్ పెన్నులను బాక్సులో వేస్తున్న విద్యార్థులు

కేరళ రాష్ట్రంలోని కోజికోడ్(పాలఘాట్)లో హరిశంకర్ నాయర్, పి.కారుణ్య డిగ్రీ ఆఖరి ఏడాది చదువుతున్నారు. వాడి పారేసే ప్లాస్టిక్ బాల్ పాయింట్ పెన్నులను మళ్లీ తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి వినూత్న ఆలోచన చేశారు. ఆ ప్రయోగానికి ట్రిబుల్ 'ఆర్' అని పేరు పెట్టారు. అంటే... రెడ్యూస్ - కాలుష్యం తగ్గించడానికి, రీయూజ్ - పునర్వినియోగం, రీసైక్లింగ్ - పునరుత్పత్తి అర్థం వచ్చేలా పేరు పెట్టారు. తమ ఆలోచనను అమలు చేయడానికి మొదటిగా తమ కళాశాలలోనే ప్రత్యేక పెట్టెలు ఏర్పాటు చేశారు. విద్యార్థులెవరైనా బాల్‌పాయింట్ పెన్నుల్లో ఇంకు అయిపోయాక ఎక్కడా పడేయరాదని, నేరుగా పెట్టెల్లో వేసేలా అవగాహన కల్పించారు. అలా పెట్టెలు నిండిన తర్వాత ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ప్రతినిధులకు సమాచారం చేరవేసి... వాటిని పునరుత్పత్తికి ఇచ్చేవారు. ఆ ప్రాజెక్టుపై పరిశీలన చేసిన జీవీఎంసీ అధికారులు నగరంలో ప్రవేశపెట్టారు.

మూడు 'ఆర్'లకు బీజం ఇలా...

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలి



ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయడానికి ఇప్పటికే పాలిథిన్ సంచులను నగరంలో నిషేధించాం. తరచూ మార్కెట్లోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తూ... పాలిథిన్ సంచులు వినియోగిస్తున్న వారికి జరిమానాలు విధిస్తున్నాం. ప్లాస్టిక్ బాల్‌పాయింట్ పెన్నుల వాడకం ఎక్కువైన నేపథ్యంలో.... వాటి వ్యర్థాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వాటిని కట్టడి చేసే ప్రయత్నంలోనే పాఠశాలల్లో ప్రత్యేక పెట్టెలు ఏర్పాటు చేశాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు సమష్టిగా ఈ ప్రయత్నంలో భాగస్వాములు కావాలని సూచించాం. నగర పౌరులు కూడా ప్లాస్టిక్ నిరోధకానికి సహకరించాలి.

– హరినారాయణన్, కమిషనర్, జీవీఎంసీ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం



కేరళలో ఇద్దరు విద్యార్థులకు వచ్చిన ఆలోచనను నగరంలో అమలు చేయడం అభినందనీయం. కమిషనర్ ఆదేశాల మేరకు మా పాఠశాలలోని అయిదు బ్లాకుల వద్ద పెట్టెలను ఏర్పాటు చేశాం. ఈ పెట్టెలు నిండిన తర్వాత జీవీఎంసీ ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తాం. ఈ విధానం వల్ల కాలుష్యం తగ్గి, పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుంది. ఈ విధానంపై నిత్యం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నాం.

– కె.వి.సుబ్బారావు, మల్కాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

Junior Inter
STUDY PLAN
CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Writer:
A.N.S. Sankara Rao
Subject Expert



Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.



జల క్రీడ కాదండోయ్..
నిర్లక్ష్యపు క్రీనీడ...

-చిత్రం : నాయుడు, ఈనాడు

వంతెన కింద ఈ ఫౌంటెయిన్ ఏంటబ్బా.. ఇక్కడ కొత్తగా ఏమైనా జలక్రీడలు ఏర్పాటుచేశారా? అనే అనుమానం ఈ చిత్రం చూస్తే మీకు తప్పక కలుగుతుంది. ఓ మంచినీటి పైప్ లైన్ పగిలి ఉవ్వెత్తున ఎగస్తోన్న జల విన్యాసమిది. గోస్తనీ నదిలోనుంచి వెళ్తున్న మంచినీటి పైప్‌లైన్‌కు తగరపువలస వంతెన వద్ద పెద్ద కన్నం ఏర్పడింది. దాన్నుంచి విపరీత ఒత్తిడితో పెద్దఎత్తున నీరు వెల్లువెత్తుతోంది. ప్రధానపైపులైను కావడంతో చాలానీరు వృథాగా పోతోంది.


గాజువాకలోని చైతన్య విద్యాలయంలో మట్టిబొమ్మలను తీర్చిదిద్దుతూ..


బీచ్‌రోడ్డులో జి.వి.పి. ఎం.ఎంల్.బి.టి పాఠశాలలో మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు

చిట్టి చేతుల్లో నీ రూపం...

గణేశుడంటే చిన్నారులకు భలే ఇష్టం. ఎందుకంటే వాళ్లకు మార్కులు వేయిస్తాడు.. ప్రతీ పరీక్షలోనూ పాస్ చేయిస్తాడు. ఉన్నత స్థానాలకు చేరేంతటి శక్తిని ప్రసాదిస్తాడు. అందుకే వినాయక చతుర్థి రోజున వారంతా పాలవెల్లి కట్టి.. పండ్లన్నీ పెట్టి.. దానిలో పుస్తకాలను పెట్టి పూజిస్తారు. రంగుల విగ్రహాలను కాకుండా పర్యావరణానికి మేలుచేలేలా మట్టిని కలిపి.. తమ చిట్టి చేతులతో విగ్రహాలను తయారుచేశారు. ఈ ప్రక్రియను బుధవారం నగరంలోని పలు పాఠశాలల్లో నిర్వహించారు. -న్యూస్‌టుడే బృందం


ఎంవీపీ కాలనీలోని ఓ విద్యాసంస్థలో నిర్వహించిన గణపతి ఉత్సవాల్లో విద్యార్థుల నృత్యం

ప్రతి మండపానికీ బార్‌కోడ్

అనుమతులకు పెరుగుతున్న అర్జీలు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: వినాయక చతుర్థి ఉత్సవాల పర్యవేక్షణకు నగర పోలీసు వ్యవస్థ ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సరికొత్త సాంకేతికతను అమల్లోకి తెస్తోంది. 'స్మార్ట్ పోలీసింగ్'లో భాగంగా ప్రతీ మండపానికి క్యూఆర్ బార్ కోడ్‌లను జారీ చేస్తున్నారు. యునిహోల్ట్ టెక్నాలాజీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ద్వారా వీటిని తయారు చేశామని పోలీసులు చెబుతున్నారు. దీనిలో మండపం చిరునామా.. దాని నిర్వాహకుల పేర్లు, వారి చిరునామాలు, అక్కడ విగ్రహం ఎత్తు.. దానికి విద్యుత్తు సదుపాయం తీరు.. ఎన్నిరోజులకు అనుమతి తీసుకున్నారు.. ఇలా ప్రతీ వివరాన్ని నిక్షిప్తం చేస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా మండపాల వద్ద అవసరమైన సమయంలో ట్యాబ్‌లెట్ కంప్యూటర్‌ల ద్వారా స్కానింగ్ చేస్తే ఆ వివరాలన్నీ తెరపై ప్రత్యక్షమవుతాయన్నారు. అర్జీలు పెట్టుకున్న ప్రతీ ఒక్క మండపానికి ఈ క్యూఆర్ బార్ కోడ్‌లను నేటి నుంచి జారీ చేయడం ప్రారంభిస్తామని వివరించారు.


అనుమతుల నేపథ్యంలో మండపాలకు ఇవ్వనున్న క్యూఆర్ కోడ్‌లు

552 దరఖాస్తుల రాక...

మూడు అడుగుల పైబడి ఎత్తు ఉండే విగ్రహాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పోలీసులు సూచించడంతో అనుమతుల కోసం ఆయా సబ్‌డివిజన్‌ల పరిధిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్‌రూమ్‌లలో మండప నిర్వహణదారులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెడుతున్నారు. మొదటి మూడు రోజుల పాటు స్వల్పంగానే వచ్చిన అర్జీలు తర్వాత పోటెత్తుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నానికి 303 అర్జీలు రాగా.. బుధవారం సాయంత్రానికి వాటి సంఖ్య 552కు చేరింది. విద్యుత్తు విభాగంతో పాటుగా జీవీఎంసీ అధికారుల అనుమతులు కలిపి తీసుకుంటున్నట్టు సంబంధిత విభాగ అధికారులు వెల్లడించారు. ఒక్కో మండపం నుంచి అయిదుగురి సభ్యుల ఆధార్ కార్డులను, వారి పూర్తి వివరాలను తీసుకోవడంతో పాటు వాటిని పూర్తిగా పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇస్తున్నట్టు వివరించారు.

బుధవారం నాటికి వచ్చిన దరఖాస్తులు	: 552
తూర్పు సబ్‌డివిజన్ పరిధిలో	: 187
మధురవాడ పరిధిలో	: 84
ద్వారకా పరిధిలో	: 65
పశ్చిమ పరిధిలో	: 59
హార్బర్ పరిధిలో	: 126
దక్షిణ సబ్‌డివిజన్లో	: 31

అప్పన్న సన్నిధిలో వసుంధర

సింహాచలం, న్యూస్‌టుడే: ప్రముఖ సినీ కథా నాయకుడు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర బుధవారం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా మండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థానమండపంలో పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామి ప్రసాదం అందజేశారు.


కప్ప స్తంభం వద్ద పూజలు చేస్తున్న సినీనటుడు బాలకృష్ణ సతీమణి వసుంధర

చరణ్ గ్రూప్ నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: చరణ్ గ్రూప్ స్థిరాస్తి వ్యాపార సంస్థ కొత్తవలస వద్ద నూతనంగా వేసిన లే-అవుట్ వెంచర్ బ్రోచర్‌ను సంస్థ అధినేత వేముల పరంధామనాయుడు (బాబు) తన పుట్టిన రోజు సందర్భంగా బుధవారం హోటల్ దసపల్లాలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కొత్తవలస పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని, ఈ ఉద్దేశంతోనే అక్కడ వెంచర్ వేసినట్టు తెలిపారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో బాలరాజ్‌గౌడ్, మేనేజర్ కల్పన, మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చరణ్‌గ్రూపు సంస్థ అధినేత వేముల పరంధామనాయుడు

అంతర్ పాఠశాలల హాకీ పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: వీబీ నాయుడు స్మారక ఆహ్వానపు అంతర్ పాఠశాలల హాకీ పోటీలు బుధవారం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను జీవీఎంసీ కమిషనరు హరినారాయణన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుల్లయ్య కళాశాల ప్రిన్సిపల్ వై. పోలిరెడ్డి, డీఎస్‌డీవో జూన్‌గాల్లోయట్, వి. సాయికుమార్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న జీవీఎంసీ కమిషనరు హరినారాయణన్

తొలి రోజు ఫలితాలు

గుంతకల పాఠశాల జట్టు 3-0 గోల్స్‌తో ఎస్ఎఫ్ఎస్ జట్టుపై, స్టీల్‌ప్లాంటు జట్టు 5-0 గోల్స్‌తో శారద పాఠశాల జట్టుపై, పోర్టు పాఠశాల జట్టు 7-0 గోల్స్‌తో సెయింటు పాఠశాల జట్టుపై సింహాచలం పాఠశాల జట్టు 3-0 గోల్స్‌తో చైతన్య పాఠశాల జట్టుపై, గుంతకల పాఠశాల జట్టు 3-2 గోల్స్‌తో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జట్టుపై, స్టీల్‌ప్లాంటు జట్టు 6-2 గోల్స్‌తో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జట్టుపై, ఎస్ఎఫ్ఎస్ (మధురవాడ) జట్టు 3-1 గోల్స్‌తో ప్రభుత్వ పాఠశాల జట్టుపై, ప్రభుత్వ పాఠశాల జట్టు 1-0 గోల్స్‌తో శారద పాఠశాల జట్టుపై విజయాలు సాధించాయి.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం. మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి మున్ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్గీకరించడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నెరవేరినట్లే.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
   1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
   3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1
2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
   1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
   3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు
3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
   1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
   3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి
4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
   1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ
5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
   1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
   3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30
6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
   1) 14% 2) 15% 3) 16% 4) 17%
7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
   1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
   3) నితిన్ మిత్రా 4) రాజీవ్ కుమార్
8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
   1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ
9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
   1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
   3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు
10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
    1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
    3) 279 ఎ (1) 4) 280 ఎ (1)
11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
    1) హరియాణా 2) అసోం
    3) గుజరాత్ 4) పంజాబ్
12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
    1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
    3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ నెల 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉడకబెట్టిన గుడ్లను ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ పంపిణీ వ్యవహారం ఇప్పుడు ప్రహసనంగా తయారైంది.



గుడ్లు తేలేస్తున్నారు..!

విద్యార్థులకు పోషకాహారం పంపిణీలో చుక్కెదురు

ప్రధానోపాధ్యాయులకు తప్పని ఇబ్బందులు

న్యూస్‌టుడే - గాజువాక

గుడ్ల పంపిణీ గుత్తేదారు ఏజెన్సీల నిర్వాహకులు వాటిని తీసుకొచ్చి పాఠశాలల ఉపాధ్యాయులకు అప్పగిస్తున్నారు. వాటిని నిల్వ ఉంచడం, ఉడకబెట్టడం, విద్యార్థులకు పంచడంలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఇచ్చిన గుడ్లను ఏం చేయాలో తెలియక ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటుంటే... పిల్లలు మాత్రం 'గుడ్లివ్వండి టీచరు..' అంటూ చేతులు చాస్తున్నారు.

అంతా శాకాహారమే...

గాజువాక, పెదగంట్యాడ మండలాల్లో 11 జెడ్పీ పాఠశాలలున్నాయి. దాదాపు 13,500 మంది విద్యార్థులున్నారు. వీరికి మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) కింద అక్షయపాత్ర ఫౌండేషన్ భోజనాలు అందిస్తోంది. ఇస్కాన్ అనుబంధ సంస్థ కావడంతో శాఖాహారమే ఇస్తోంది. కూరల్లో కనీసం ఉల్లిపాయ కూడా వాడరు. హైస్కూలు విద్యార్థులకు వారంలో మూడు రోజులు (సోమ, బుధ, శుక్రవారాలు) మధ్యాహ్న భోజనంలో ఉడికిన గుడ్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. తాము ఈ పని చేయలేమని అక్షయపాత్ర నిర్వాహకులు ముందే చెప్పేశారు. పెందుర్తి ఎంఈవో పరిధిలోని చినగదిలి మండలంలో 12, పెందుర్తి మండలంలో 11 ఉన్నత పాఠశాలల్లో ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు ఎండీఎం అమలు చేస్తున్నాయి. ఎటొచ్చీ గాజువాకలోనే అక్షయ పాత్ర సంస్థ ఎండీఎం అమలు చేయకపోవడం వల్ల ఉడికిన గుడ్ల పంపిణీ గందరగోళంలో పడింది.

ఇదీ పరిస్థితి

ప్రైవేటు ఏజెన్సీ నిర్వాహకులు ఆయా పాఠశాలలకు వారానికి సరిపడా గుడ్లు ఇచ్చి వెళ్లిపోతున్నారు. గాజువాక హైస్కూల్లోని 1793 మంది విద్యార్థులకు వారానికి (మూడు రోజులకు) సరిపడా అంటే.. 5379 కోడిగుడ్లను తీసుకొచ్చి ఉపాధ్యాయులకు అందించారు. మిగిలిన పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి. వాటిని ఎవరు వండాలి...? ఎలా పంపిణీ చేయాలన్న అంశంపై స్పష్టమైన ఆదేశాల్లేవు. దీనిపై పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా కార్యాలయాన్ని సంప్రదిస్తే.... ప్రతి పాఠశాలకు వంటగ్యాస్ సిలెండరు, స్టవ్, ఒక వంటమనిషి, ఒక సహాయకుడ్ని ఇస్తామంటూ సమాధానం వచ్చింది. ఇప్పటికీ అలాంటి ఏర్పాట్లు ఏమీ లేవని ఉపాధ్యాయులు చెబుతున్నారు.



గుడ్లను ఏమి చేయాలని ఉన్నతాధికారులతో చరవాణీలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

అక్రమాలను నిరోధించడానికి ప్రతీ గుడ్డుపై ఏపీడీఎస్-ఎండీఎం పేరిట ముద్రలు వేశారు. గుడ్డు పగిలిపోయినా, పిల్లలకు అందకపోయినా, అవి కుళ్లిపోయినా పూర్తి బాధ్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులదేనని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గుడ్లను భద్రపరచడానికి ఆయా వారు నానా ఇబ్బందులు పడుతున్నారు.

సాధారణంగా గుడ్లు 15 రోజులకంటే ఎక్కువ రోజులు నిల్వ ఉండవు. ఎప్పుడో సేకరించిన గుడ్లను గుత్తేదారులు పాఠశాలలకు ఇస్తుండడంతో వాటిని తీసుకోవడానికి పాఠశాలల యాజమన్యాలు ఆసక్తి చూపడం లేదు.

ఈ పరిస్థితిపై పెందుర్తి ఎంఈవో సాంబశివరావును సంప్రదిస్తే... అన్ని పాఠశాలల్లోనూ గుడ్ల పంపిణీ మొదలైందని, ఒక్క అక్షయ పాత్ర ఎండీఎం విషయంలోనే సమస్య ఎదురవుతుందన్నారు. అందుకే ఆయా పాఠశాలలకు వంటగ్యాస్, సిలెండర్లు పంపుతామని, వంట మనిషిని కూడా ఇవ్వడానికి యోచిస్తున్నామన్నారు. అప్పటి వరకు గుడ్లు పాడైపోతే బాధ్యత ఎవరు తీసుకుంటారన్న ప్రశ్నకు ఆయన సమాధానం దాటవేశారు.

అప్పటి వరకు పచ్చి గుడ్లు పిల్లలకు ఇచ్చి ఇంటికి పంపిద్దామంటే నిబంధనలు ఒప్పుకోవని, మొత్తం మీద గుడ్లు వ్యవహారం తేలే వరకు ఇబ్బందులు తప్పేలా లేవని ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు.

ఏయూని సందర్శించిన పీఆర్‌సీ కమిటీ సభ్యులు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: కేంద్ర కుటుంబ సంక్షేమం, ఆరోగ్యశాఖకు చెందిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కమిటీ సభ్యులు ఏయూను సందర్శించారు. పీఆర్‌సీ కమిటీ సభ్యులు హైదరాబాద్ జేఎన్‌టీయూకు చెందిన విశ్రాంత ఆచార్యులు పి.ఎం.కులకర్ణి, ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ ఉన్నీసాలు ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావును కలిశారు. అనంతరం కమిటీ సభ్యులిద్దరూ ఏయూలోగల పీఆర్‌సీ కేంద్రంలోని రికార్డులను తనిఖీలు చేశారు. మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు సేకరించారు. కమిటీ సభ్యులను వీసీ ఆచార్య నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డి.ఈ. బాబు, డీన్ అకడమిక్ ఎఫైర్స్ ఆచార్య కె.నిరంజన్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.వెంకటసుబ్బయ్య, పీఆర్‌సీ డైరెక్టర్ ఆచార్య మునిస్వామిలు సత్కరించారు.

అనుమతుల్లేని కళాశాలల్లో అధికారుల తనిఖీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలల్లో బుధవారం ఇంటర్మీడియట్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకుడు (ఆర్.ఐ.ఒ) టి.నగేష్‌కుమార్ తనిఖీలు చేపట్టారు. సీబీఎం కాంపౌండ్ సమీపంలో నిర్వహిస్తున్న వెలిసిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్, రామటాకీస్ సమీపంలోని సుజ్ఞాన్ ఐసీ మెడికల్ అకాడమీ కళాశాలను తనిఖీ చేసి వీటికి ఇంటర్ బోర్డు నుంచి ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు పరీక్షల్లో హాల్‌టిక్కెట్‌లు జారీ కావన్నారు. అనుమతులు లేని మరిన్ని కళాశాలలపై త్వరలో దాడులు చేపట్టనున్నట్లు ఆర్.ఐ.ఒ. తెలిపారు.



ఇంటర్మీడియట్ బోర్డు సిబ్బందితో వాగ్వాదం చేస్తున్న ప్రయివేట్ కళాశాలల యాజమాన్య ప్రతినిధి

విద్యుత్తు ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలి

ఈపీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిరసన

గురుద్వారా, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో పని చేస్తున్న విద్యుత్తు ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించడంతో పాటు, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులంతా గురుద్వారా ప్రార్థన మందిరం నుంచి ర్యాలీగా బయలుదేరి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి మాట్లాడుతూ మూడేళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్తు ఒప్పంద కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తమ డిమాండ్లను సెప్టెంబరు 30వ తేదీలోగా పరిష్కరించకుంటే సమ్మెకి దిగుతామని హెచ్చరించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కరవైందని, ఎలాంటి కారణాలు లేకుండానే విధుల్లోంచి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు సంస్థలో దాదాపు 25 వేల మంది కార్మికులు ఒప్పంద పద్ధతిలో ఎలాంటి సదుపాయాలు లేకుండానే సంస్థ పురోగతికి కృషి చేస్తున్నారని సంఘం గౌరవ అధ్యక్షుడు, సీఐటీయూ నాయకుడు రాజేశ్వరరావు అన్నారు. అనంతరం సంస్థ జీఎంలకు సమ్మె నోటీసు, వినతిపత్రం అందజేశారు. నిరసనలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి హాజరైన కార్మికులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీగా వెళ్తున్న ఈపీడీసీఎల్ ఒప్పంద కార్మికులు

కరవు జిల్లాగా ప్రకటించాలి

జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

హాజరు కాని నగర ఎమ్మెల్యేలు, ఎంపీలు

విశాఖపట్నం: 'ఆగస్టు నెలాఖరైనా 20 శాతం కూడా నాట్లు పడలేదు. వర్షాలు కురవక రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసిన నాట్లు కూడా నీరులేక ఎండిపోతున్నాయి. రైతులు ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారు. వ్యవసాయ శాఖ చెబుతున్న గణాంకాలు తప్పు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే రైతుల ఆవేదన తెలుస్తుంది. ఇప్పుడు వర్షం పడినా రైతులకు ఉపయోగం ఉండదు. వెంటనే కరవు జిల్లాగా ప్రకటించాలని ఏకగ్రీవ తీర్మానం చేయాలని' అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రతిపాదించారు. దీనికి మిగతా సభ్యులంతా ఆమోదం తెలిపారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని ఈ అంశంపై తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు చెప్పారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది.



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని

సమావేశంలో తొలుత వైద్యఆరోగ్య శాఖ ప్రగతిని డీఎంహెచ్‌ఓ డాక్టర్ రమేష్ వివరించారు. దీనిపై ఎమ్మెల్యే పీలా గోవింద మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రాలు ఎందుకు పనికిరాకుండా ఉంటున్నాయని వాటిని వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, వారికి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలన్నారు.

జిల్లాలో వ్యవసాయ శాఖ పనితీరు బాగోలేదని జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముక్తకంఠంతో విమర్శించారు. వర్షాలు పడక అన్నదాతలు దిక్కులు చూస్తుంటే 45 శాతం నాట్లు పడినట్లు ప్రభుత్వానికి లెక్కలు చెప్పడమేంటని ఎమ్మెల్యే పీలా గోవింద ప్రశ్నించారు. మన్యంలో కురిసిన వర్షాన్ని మైదాన ప్రాంతంలో పడినట్లు చూపితే జిల్లాలో వాస్తవ పరిస్థితులు ప్రభుత్వానికి వెళ్లవన్నారు.

ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ, 'వ్యవసాయ శాఖ పనితీరు చాలా ఘోరంగా ఉంది. రైతు రథాలు మొదట 400 వచ్చాయన్నారు. ఇప్పుడు 660కి పెరిగాయన్నారు. సమావేశంలో సభ్యులకిచ్చే సమాచారంలో ఆ విషయాన్ని ఎందుకు పొందుపరచలేదని ప్రశ్నించారు. కౌలు రైతులు జిల్లాలో 50శాతం పైగా ఉంటే మీరు వందల్లో ఉన్నట్లు చూపుతున్నారు. వారికి రుణాలిప్పించడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన వ్యవసాయ శాఖ జేడీ శివప్రసాద్ కౌలు రైతుల రుణాల విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయని భూ యజమానులకు రుణాలిచ్చే బ్యాంకులు కౌలుదారులకు ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నారని చెప్పారు. కలెక్టర్ బ్యాంకర్లకు ఈ విషయమై సూచనలు చేసినా వాళ్లు స్పందించడం లేదని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లండని ఎమ్మెల్సీ సూచించారు.


గృహనిర్మాణ పథకానికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో పేదల రేషన్ కార్డులను తీసుకుపోయి వాటిపై ఇళ్లు మంజూరు చేయించుకుని నిధులు మింగేశారని, ఇప్పుడు కొత్తగా ఇళ్లు మంజూరు చేయాలంటే ఇది వరకే మంజూరు చేసినట్లు వస్తోందని భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు అధికారులను ప్రశ్నించారు. ఈ సమస్య అన్ని మండలాల్లోను ఉందని మిగతా సభ్యులు చెప్పడంతో వారి వివరాలను అందిస్తే విచారణ జరిపి న్యాయం చేస్తానని జేసీ హామీ ఇచ్చారు.

వీటితో పాటు జిల్లాలోని వివిధ సమస్యలపై సభ్యులు చర్చించారు. అనకాపల్లి, అరకులోయ ఎమ్మెల్యేలు తప్ప మిగిలిన ఎమ్మెల్యేలు, ఎంపీలు సమావేశానికి హాజరుకాలేదు. ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులు, కలెక్టర్ సైతం ప్రధాన కార్యదర్శితో వీడియో కాన్ఫరెన్స్ ఉందని సమావేశానికి రాలేదు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, జెడ్పీ సీఈవో జయప్రకాశ్‌నారాయణ్, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...

చుకుచుకు కాదు... రయ్ రయ్!



1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్‌డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేడు


– గౌతమ బుద్ధుడు


చిలిపి ప్రశ్న


రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?









నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్



కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం V☐☐
2. గెలుపు V☐☐
3. ఖరీదు V☐☐
4. ఆశ్చర్యం V☐☐
5. పెళ్లి V☐☐
6. అమ్మకం V☐☐
7. నమ్మకం V☐☐
8. పద్ధతి V☐☐

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు





గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లెంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ

జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కను గుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్



జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'దొండకాయ పల్లీ ఇగురు' మీచేతి వంట 'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు', జస్ట్ ఎ మినిట్ 'క్యాప్సికం ఫ్రిట్టర్స్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: **మధురిమలు,** 7-00: **సన్‌రైజ్ సినిమా: కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: **మార్నింగ్ షో: హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: **మాట్నీ: ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: **ఈవినింగ్ షో: జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: **ఫస్ట్ షో: రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...**

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** (వృద్ధ వయసు వారికోసం) – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **గోలీమార్.**

కౌమార పిల్లలను.... కంటికి రెప్పలా కాపాడుకోవాలి

పిల్లల హక్కుల కార్యకర్త షీలా బర్సే

ఈనాడు, విశాఖపట్నం: తల్లిదండ్రులు కౌమార వయస్సున్న పిల్లలను జాగ్రత్తగా, కంటికి రెప్పలా కాపాడుకోకపోతే వారు చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని పిల్లల హక్కుల కార్యకర్త షీలా బర్సే పేర్కొన్నారు. బుధవారం ఓ హోటల్లో పిల్లల హక్కులపై యునిసెఫ్, ఆంధ్ర విశ్వవిద్యాలయ భాగస్వామ్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొమ్మిదేళ్ల నుంచి 19 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇల్లు, పరిసరాలు, కుటుంబ పరిస్థితులు, స్నేహాలు వారిపై ఎంతో ప్రభావం చూపుతాయన్నారు. పలు ప్రాంతాల్లో ఊహ తెలియని తెలీని చిన్న చిన్నవయస్సులోనే ఆడ పిల్లలకు వివాహాలు చేస్తున్నారన్నారు. పిల్లలు, తల్లిదండ్రుల మధ్య స్నేహపూర్వక వాతావరణం లేకపోతే తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయని పేర్కొన్నారు.



పిల్లల హక్కులపై ప్రసంగిస్తున్న షీలా బర్సే

విశాఖలో 57 శాతం బాల్య వివాహాలు.... విశాఖ జిల్లాలో బాల్య వివాహాల శాతం 57గా ఉందని యునిసెఫ్ ప్రతినిధి ప్రసూన్‌సేన్ చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిందన్నారు. కౌమార వయసు పిల్లలపై ఎ.యు. జర్నలిజం విభాగ ఆచార్యులు ఆచార్య డి.వి.ఆర్.మూర్తి రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

తెరపై ఈనాడు

వివేకం : సంగం, కామేశ్వరి, విమాక్స్-3, లీలామహల్, శ్రీలక్ష్మినరసింహ స్క్రీన్-2, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
ఆనందో బ్రహ్మ: శారద, విమాక్స్-2, శ్రీకన్య, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
ప్రతిక్షణం: శ్రీవెంకటేశ్వర, పరమేశ్వరి పిక్చర్ పేలస్
ANNABELLE: CREATION: రమాదేవి, మెలోడి
నేనే రాజు నేనే మంత్రి: జోతి, శ్రీరామ, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 (6.50, 9.50)
జయ జానకి నాయక: శరత్, విమాక్స్-1, శ్రీలక్ష్మినరసింహస్క్రీన్-1
లై: వెంకటేశ్వర
ఫిదా : జగదాంబ, కిన్నెర
నిన్నుకోరి : గోకుల్

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్‌డ్: 150; స్కిన్‌లెస్: 160.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 79; లైవ్: 93; డ్రెస్‌డ్: 137; స్కిన్‌లెస్: 153.
(కిలోకి – రూపాయలలో)

నగరంలో ఈనాడు

ఉదయం 6.30 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న సెంట్రల్‌పార్కులో రివార్డు సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ 8.30 గంటలకు ఆశీలమెట్ట సంపత్ వినాయక ఆలయం వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ జగదాంబ సెయింట్ ఆంథోని స్కూల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకూ ప్రయివేట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ర్యాలీ 10.30 గంటలకు జిల్లా పరిషత్తులోని డీడీ కార్యాలయంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల సీతమ్మధార నార్లవెంకటేశ్వరరావు భవన్‌లో వీజేఎఫ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ సాయంత్రం 6 గంటలకు లలితపీఠంలో 'విశాఖజిల్లా కథలు- మాండలిక భాషలు'పై ప్రసంగం 6.30 గంటలకు ఏయూ టి.ఎల్.ఎన్.సభా హాలులో సదస్సు

విజయనగరంలో సెప్టెంబర్ 10న
వెలమ వధూవరుల వివాహ పరిచయ వేదిక

వెలమ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ విజయనగరంలో సెప్టెంబర్ 10న పరిచయ వేదిక నిర్వహిస్తుంది.

వేదిక: హోటల్ మయూర, ట్యాంక్‌బండ్ రోడ్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర, విజయనగరం. వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 1900/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఆర్.కె. ప్లాజా, 1వ అంతస్తు, మయూరి జంక్షన్, విజయనగరం. **ఫోన్స్ :** 7993194026, 8008550133, **విశాఖపట్నం:** 8008550215, **రాజమహేంద్రవరం:** 8008551135, **కాకినాడ:** 8008550135, **శ్రీకాకుళం:** 8008550133. వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

తిరుమలదర్శిని

వసతి: రూ.500: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 22 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.100:** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 22 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.50:** ఖాళీలు లేవు, శ్రీనివాసం **(రూ.200):** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 22 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **దర్శనం: రూ.50:** ఖాళీలు లేవు, **రూ.300 (శీఘ్రదర్శనం):** ఆగస్టు 29 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 2, 5, 19, 23, 27, 29, 30, అక్టోబరు 1, 6, 7,8, 13, 14న తప్ప) ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : ఆగస్టు 26 నుంచి డిసెంబరు 22 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం ఆగస్టు 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265
వెబ్‌సైట్:
ttdsevaonline.com

మార్కెట్‌లోకి నెక్స్ట్‌జెన్ వెర్నా కారు

మధురవాడ, న్యూస్‌టుడే: హ్యుందాయ్ 5వ జనరేషన్ నూతన పద్ధతిలో వెర్నా కారును పీ.ఎం.పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న మ్యాంగో హ్యుందాయ్ షోరూంలో ఆ సంస్థ ఎండీ గోలి వెంకట్ బుధవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. మొదటి కారును కొనుగోలుదారుడు వి.ఎస్.శివాజీరాజా, సీహెచ్.బి.చంటిలకు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ రెండు వెర్షన్లలో తయారైన ఈ కార్లు పెట్రోల్ మోడల్ రూ.7.99 లక్షల నుంచి రూ.12.23 లక్షల శ్రేణిలోనూ; డీజిల్ మోడల్ రూ.9.19 నుంచి రూ.12.61 లక్షల శ్రేణుల్లో ఉంటుందన్నారు. ఈ కొత్త నెక్స్ట్‌జెన్ వెర్నాలో 1.6 పెట్రోల్, డీజిల్ ఇంజిన్స్, మాన్యువల్ సిక్స్ స్పీడ్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, సన్ రూఫ్, డ్యూయల్ ఎయిర్ బ్యాగ్స్ ఏబీఎస్, రియర్ పార్కింగ్ సెన్సార్‌లు, క్రూజ్ కంట్రోల్ సిస్టమ్స్, ముందు కిటికీ సీట్లు వంటి పలు ప్రత్యేక పద్ధతుల్లో ఈ కారు రూపొందిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ నరేన్‌కస, సేల్స్ హెడ్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.



వెర్నా కారును విడుదల చేస్తున్న షోరూం ప్రతినిధులు



పదో తరగతి పూర్తయ్యాక ఉద్యోగాలు దొరక్క అల్లరి చిల్లరగా తిరిగే వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారికో దారి చూపే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (నైపుణ్య శిక్షణ కేంద్రం) క్రమంగా 'అవార్డులు' వరించే స్థాయి ఎదిగింది. చేసే పనిని వినూత్నంగా చేయడం.. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం.. సామాజిక బాధ్యత నిధులను చక్కగా సమీకరించుకోవడం.. తిరిగి వాటిని నైపుణ్యం పెంచుకోవడానికి వినియోగించడం వంటివి 'అసోచాం' అవార్డు తెచ్చిపెట్టాయి. ఇటీవల దిల్లీలో కేంద్రమంత్రి చేతుల మీదుగా నిర్వాహకులు ఈ అవార్డు అందుకున్నారు. విద్యార్థులను నైపుణ్య దిశగా తీర్చిదిద్దడమే కాదు.. వారి మనోవికాసం, బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడానికి కూడా ఈ సంస్థ కృషి చేస్తోంది.

అసోచాం అవార్డు పొందిన నైపుణ్య సంస్థ

విద్యార్థులకు ఉచితంగా శిక్షణలు

72 శాతం మందికి ఉపాధి

ప్రధాని కలలు నిజమాయెనే..



న్యూస్‌టుడే – ఆరిలోవ

ఈ ప్రాజెక్టు మన ప్రధాని కలల రూపం. యువతలో నైపుణ్యం తగ్గుతోందని.. ఇది ఉపాధికి అవరోధంగా మారుతుందనే ఉద్దేశంతో వారి శక్తి సామర్థ్యాలకు పదును పెట్టేందుకు దేశవ్యాప్తంగా ఐదుచోట్ల నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో ముడసర్లోవలోని కేంద్రం ఒకటి. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ శిక్షణ నడుస్తోంది. వీటి నిర్వహణను కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఎనిమిది పెట్రోలియం సంస్థలకు అప్పగించింది. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, కార్పొరేట్ సంస్థ సామాజిక సేవలో భాగంగా ఈ ప్రాజెక్టును నిర్వహించాల్సిందిగా సూచించింది. ఆయా ప్రాంతాల్లో ఎక్కువ వ్యాపారం చేసే చమురు సంస్థలకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. నిర్వహణ సంస్థ 30 శాతం, మిగిలిన 7 సంస్థలూ 70 శాతం నిర్వహణ ఖర్చులను భరించాల్సి ఉంటుంది. విశాఖ నగరంలో గతేడాది సెప్టెంబరు నెలాఖరులో మొదటి విడత శిక్షణ ప్రారంభించారు. పదో తరగతి, ఐ.టి.ఐ, ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులు. 300 మందికి సరిపడే వసతి సౌకర్యం కూడా ఉంది. గ్రామీణ విద్యార్థులు ఇక్కడే ఉంటుండగా, కొందరు స్థానికులు మాత్రం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉండి, తర్వాత ఇంటికి వెళుతున్నారు.





నైపుణ్య శిక్షణ కేంద్రం

పేరు: స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, ముడసర్లోవ

సహకారం: దేశంలోని ఎనిమిది పెట్రోలియం సంస్థల సంయుక్త సహకారం

ఉద్దేశం: యువతకు నైపుణ్య శిక్షణ

ఇప్పటి వరకు శిక్షణ: 732 మందికి

ఉపాధి: 527 మందికి

వీరికి వేతనం: రూ. 9 వేల నుంచి 16 వేల వరకు

శిక్షణ కాలం: 3 నెలలు

శిక్షణ ఒక్కటేనా?

మూడు పూటలా భోజనం, సాయంత్రం అల్పాహారం, బస, ఉదయం లేవగానే యోగా, సాయంత్రం ఆటలు, వ్యక్తిత్వ వికాస ప్రసంగాలు వంటివి ఉన్నాయి. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తాము చేయాల్సిందంతా చేస్తున్నామని సంస్థ ఇన్‌ఛార్జి సి.వి.ఎస్. దాస్ తెలిపారు. క్రమశిక్షణ గల విద్యార్థులుగానే కాకుండా, బాధ్యత గల పౌరుడిగా, దేశానికి సేవలందించే విధంగా వారిని తీర్చి దిద్దడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. వసతికి ఇబ్బంది లేకుండా సమీపంలోని ప్రయివేటు భవనం కూడా అద్దెకు తీసుకున్నామని తెలిపారు.

వివిధ కోర్సుల శిక్షణలో...

ప్రస్తుతం నిర్వహిస్తున్న కోర్సులు	అర్హతలు
ప్లంబింగ్	పదో తరగతి
వెల్డింగ్	పదో తరగతి
ఎలక్ట్రిషియన్	ఐ.టి.ఐ. ఎలక్ట్రికల్
ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్	ఐ.టి.ఐ. ఫిట్టర్
టెక్నిషియన్ ఇన్‌స్ట్రుమెంటేషన్	డిప్లొమా, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకట్రానిక్స్
పైప్ ఫిట్టర్	పదో తరగతి
మెయింటెనెన్స్ సూపర్‌వైజర్ లేదా హీట్ వెంటిలేషన్ అండ్ ఎ.సి. లేదా లైఫ్ సైన్సెస్	డిప్లొమా లేదా డి.ఫార్మసి లేదా ఐ.టి.ఐ. లేదా బీఎస్సీ
ఇన్వెంటరీ క్లర్క్	ఇంటర్మీడియట్
వేర్ హౌస్ పేకర్ అండ్ పేకర్	పదో తరగతి
సోలార్ పి.వి. ఇన్‌స్టాలర్	10+ఐ.టి.ఐ, లేదా డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, మెకానికల్, ఫిట్టర్, ఇన్‌స్ట్రుమెంటేషన్, వెల్డర్.
డొమెస్టిక్ ఐ.టి. హెల్ప్ డెస్క్ అటెండెంట్	ఇంటర్

చక్కటి శిక్షణ..

ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు చెందిన విద్యార్థులు ఈ సంస్థను చక్కగా వినియోగించుకుంటున్నారు. శిక్షణ ఇవ్వడమే కాదు.. వారికి కావాల్సిన పనిముట్లు, అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, వసతి, ఏకరూప దుస్తులు అందిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో వృత్తి శిక్షణ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 732 మందికి శిక్షణ ఇవ్వగా, 527 మంది ఉపాధి లభించింది. వీరు నెలకు రూ. 9 వేల నుంచి రూ. 16 వేల వరకు ఆదాయం ఆర్జిస్తున్నారు.

నేరుగా దరఖాస్తులు ఇవ్వవచ్చు

ఆయా కోర్సులకు సంబంధించి విద్యార్థులకు ఆసక్తి ఉంటే నేరుగా ముడసర్లోవ సమీపంలోని దీనదయాళపురం వద్ద ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ వద్ద పూర్తి వివరాలతో దరఖాస్తులు ఇవ్వవచ్చు. కొత్త బ్యాచ్‌లు ప్రారంభమయ్యే ముందు విద్యార్థులకు సమాచారం అందిస్తారు. మూడు జిల్లాలతో పాటు మన రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు సైతం ఇక్కడ శిక్షణ పొందవచ్చు.



ఆడుతూ... పాడుతూ...

ప్రాంగణంలోనే ఉద్యోగ మేళాలు..

శిక్షణ అనంతరం దక్కిన ధ్రువపత్రాన్ని అన్ని సంస్థలూ అంగీకరిస్తున్నాయి. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఇదే ప్రాంగణంలో ఉద్యోగ మేళాలు కూడా నిర్వహిస్తారు. కోర్సుల నిర్వహణ, అభ్యర్థుల ఎంపిక, ఉపాధి కల్పన, పర్యవేక్షణ వంటివి ఆయా కోర్సులు నిర్వహిస్తున్న సంస్థలకే అప్పగించారు. వాటి బాధ్యతల నిర్వహణకు అనుగుణంగా ఆయా సంస్థలకు నిధులు మంజూరు చేస్తారు. ఉద్యోగాలను, ఉద్యోగార్థులను వెతికే పనిని కూడా సంస్థే బాధ్యత తీసుకుంది. ఉద్యోగ రథం పేరిట ఓ సంచార వాహనాన్ని ఏర్పాటు చేసింది. ఉద్యోగాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతకటంతో పాటు, ఎక్కువమంది యువత ఉండే చోటుకు వెళ్లి ఇక్కడ నేర్పించే కోర్సుల గురించి చెప్పడం, వారి వివరాలు నమోదు చేసుకోవడం, కావాల్సిన సమాచారం అందచేయడం వంటివి ఉద్యోగ రథం చేస్తోంది.

అవార్డు వరించెనే...



అసోచాం అవార్డు అందుకుంటున్న హెచ్.పి.సి.ఎల్. సంస్థ అధికారులు

ప్రతిష్ఠాత్మక అసోచాం అవార్డు ఈ సంస్థకు ఇటీవలే లభించింది. చేసే కార్యక్రమాల్లో వినూత్నం అనే కేటగిరీలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ అందచేసింది. ఈ సంస్థ కార్యకలాపాల్లో అనేక సంస్థలను భాగస్వాములను చేసింది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రయివేటు, ప్రభుత్వ అధికారులను ఇందులో చేర్చగలిగింది. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా పెద్దపెద్ద వ్యాపార సంస్థల నుంచి శిక్షణకు అవసరమైన సామగ్రి, యంత్రాలను సమకూర్చుకోగలిగింది. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలైన స్వచ్ఛభారత్, సంకల్ప సిద్ధి, 70 ఏళ్ల స్వాతంత్ర్యదినోత్సవం వంటి కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేసింది. రాజమహేంద్రవరం కేంద్రకారాగార ఖైదీల చేతుల్లో రూపుదిద్దుకున్న ఫర్నీచర్‌ను రూ. కోటి వెచ్చించి కొనుగోలు చేయడం, వారికి అవసరమైన శిక్షణను కారాగారంలోనే ఏర్పాటు చేయడం వంటివి పరిగణలోకి తీసుకుని ఈ అవార్డును అందజేశారు.

సంక్షేమ పథకాల లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలి

అధికారులకు సీఎస్ దినేష్‌కుమార్ ఆదేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాల లక్ష్యాలను నిర్ణీత గడువులోపు చేరాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో వివిధ శాఖల కార్యక్రమాలపై సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో సెప్టెంబరు 8వ తేదీలోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ జలసిరి పనులను, స్వచ్ఛభారత్ కార్యక్రమాలతో పాటు మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి వనరుల కల్పనలో లక్ష్యాన్ని చేరాలన్నారు. హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణ పనులపై కూడా ఆరా తీశారు. వనం-మనం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున మొక్కలు పెంచాలని, జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన స్థలాలను త్వరగా సేకరించాలన్నారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం, గిరిజన ప్రాంతాల్లో 70 శాతం పూర్తిచేశామని, వచ్చే నెల 8వ తేదీలోపు లక్ష్యాన్ని చేరతామన్నారు. మిగతా సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలవుతున్నాయని, పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్ల పనుల పురోగతిలో ఉన్నాయన్నారు. సమావేశంలో సీపీవో రామశాస్త్రి, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి కన్యాశుల్కం జాతీయ ఉత్సవాలు

డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, మొజాయిక్ సాహితీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మూడు రోజులపాటు గురజాడ కన్యాశుల్కం జాతీయ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు మొజాయిక్ సంస్థ కన్వీనర్ రామతీర్థ తెలిపారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఈ నెల 26, 27 తేదీల్లో ఏయూ ప్లాటినం జూబ్లీ హాల్, 28వ తేదీన విజయనగరంలోని గురజాడ స్మారక మందిరంలో ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు 125 ఏళ్ల కన్యాశుల్కంపై జాతీయ చర్చా గోష్ఠి, జెండాపై గురజాడ-సాంస్కృతికాంజలి పుస్తకావిష్కరణ సభ, రెండో రోజు కన్యాశుల్కం సంక్షిప్త సంగ్రహ నాటక ప్రదర్శన, 3వ రోజు కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయోత్సవాల గౌరవ రజత ఫలక ప్రతిష్ఠాపన, సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జగద్ధాత్రి, ఎల్.ఆర్. స్వామి తదితరులు పాల్గొన్నారు.